

16వ పేజీలో...

# విద్యార్థులు బాలల హక్కులపై అవగాహన పెంచుకోవాలి

జిల్లా న్యాయసేవా కార్యదర్శి మాధవి లత


నల్లగొండ **వార్త**



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 08, జనవరి 2025 | 16 పేజీలు


# మహిళా ఓటర్లే.. అధికం

## ఓటర్ల తుది జాబితా విడుదల




ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 29,75,286 మంది ఓటర్లు

దేవరకొండ నియోజకవర్గంలో అధికంగా ఓటర్లు

**ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)**
గ్రామ పంచాయతీ ఎన్నికలు ఫిబ్రవరిలో జరిగే అవకాశాలు కనిపిస్తుండడంతో అధికార యంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమైంది. ఇప్పటికే పోలింగ్ కేంద్రాలు సిద్ధం చేశారు. బ్యాలెట్ పత్రాలను కూడా ప్రింటింగ్ కు ఇవ్వడంతో పాటు గుర్తులను కూడా సిద్ధం చేశారు. ఈ నేపథ్యంలో ఓటర్ల తుది జాబితాను కూడా సోమవారం అధికారులు విడుదల చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 నియోజకవర్గాలు ఉండగా 11 నియోజకవర్గాలలో మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. దేవరకొండ నియోజకవర్గం లో ఎక్కువగా ఓటర్లు నమోదు కాగా భువనగిరి నియోజ కవర్గంలో తక్కువ ఓటర్లు నమోదయ్యారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 29,75,286 మంది ఓటర్లు ఉన్నారు. ఈ మేరకు హోటల్ జాబితా విడుదలైంది. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలో 14,63,142 మంది పురుష ఓటర్లు, 15,11,939 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. పురుషుల కంటే మహిళలు 48,797 మంది అధికంగా ఉన్నారు. అదేవిధంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో 1183 మంది సర్వీస్ ఓటర్లు 205 మంది థర్డ్ జెండర్లు ఓటు హక్కు పొందారు.

దేవరకొండ నియోజకవర్గం లో 1,32611 పురుషులు, 1,31,800 మంది మహిళలు, థర్డ్ జెండర్ 19 మంది, సర్వీస్ ఓటర్లు 92 మంది మొత్తంగా 2,64,430 మంది ఓటర్లు నమోదయ్యారు. ఆలేరు నియోజకవర్గంలో 1,18,297 మంది పురుషులు, 1,19,931 మంది మహిళలు, థర్డ్ జెండర్ 20 మంది, సర్వీస్ ఓటర్లు 104 మంది మొత్తం 2,38,248 మంది నమోదు అయ్యారు.

2 లో..

# గాలిలో కలుస్తున్న.. నిండు ప్రాణాలు

నిర్లక్ష్యపు ధోరణిలో అధికారులు

-రోడ్డున బాధిత కుటుంబాలు

-చేతులు కాలినంక ఆకులు పట్టుకుంటున్న అధికారులు

**భువనగిరి, ప్రభాతవార్త :**
రోడ్డు ప్రమాదాలను నివారించాల్సిన సంబంధిత అధికార యంత్రాంగం నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తుండడంతో నిండు ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. రాజధానికి సమీపంలోనే యాదాద్రి భువనగిరి జిల్లా ఉండడంతో నిత్యం జిల్లాలో ఏదో ఒక చోట రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ప్రధానంగా హైద్రాబాద్‌నుంచి వయా

2 లో..




16వ పేజీలో...

# వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

*తిరుమలగిరి జనవరి7 ప్రభాతవార్త.*
విద్యార్థులు విద్య పట ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదివి సమాజం లో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం తిరుమలగిరి మున్సిపాలిటి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఇప్పటినుండే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఉపాధ్యాయులకి సూచించారు. పదవ తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేకంగా స్టడీ అవర్స్ ఏర్పాటు చేయాలని అలాగే

# మహిళా ఓటర్లే అధికం

(మొదటి పేజీ తరువాయి..)

తుంగతుర్తి నియోజకవర్గంలో 1,29,654 మంది పురుష ఓటర్లు, 1,31,697 మంది మహిళా ఓటర్లు, థర్డ్ జెండర్ ఆరుగురు, 140 మంది సర్వీస్ ఓటర్లు మొత్తం 2,61,357 మంది నమోదు అయ్యారు. భువనగిరి నియోజకవర్గం లో 1,09,820 మంది పురుష ఓటర్లు, 1,12,830 మంది మహిళా ఓటర్లు, ఒకరు థర్డ్ జెండర్, 54 మంది సర్వీస్ ఓటర్లు మొత్తం 2,22,651 మంది నమోదు అయ్యారు. సూర్యాపేట నియోజకవర్గంలో 1,99,999 మంది పురుషులు, 1,26,424 మంది మహిళలు 14 మంది థర్డ్ జెండర్ 102 మంది సర్వీస్ ఓటర్లు మొత్తం 2,46,437 మంది నమోదు అయ్యారు. కోదాడ నియోజకవర్గంలో 1,20,150 మంది పురుషులు, 1,27,077 మంది మహిళలు, 20 మంది థర్డ్ జెండర్, 121 మంది సర్వీస్ ఓటర్లు మొత్తం 2,47,247 మంది ఓటర్లు నమోదు అయ్యారు. హుజూర్నగర్ నియోజకవర్గంలో 1,22,663 మంది పురుష ఓటర్లు, 1,30,430 మంది మహిళా ఓటర్లు 17 మంది థర్డ్ జెండర్లు 119 మంది సర్వీస్ ఓటర్లు మొత్తం 2,53,110 మంది ఓటర్లు నమోదు అయ్యారు. నకిరేకల్ నియోజకవర్గంలో 1,25,991 మంది పురుష ఓటర్లు, 1,29,316 మహిళా ఓటర్లు నలుగురు థర్డ్ జెండర్లు 108 సర్వీస్ ఓటర్లు మొత్తం 2,55,311 మంది ఓటర్లు నమోదు అయ్యారు. మునుగోడు నియోజకవర్గంలో 1,29,235 మంది పురుష ఓటర్లు, 1,30,688 మంది మహిళా ఓటర్లు ముగ్గురు థర్డ్ జెండర్స్ 50 మంది సర్వీస్ ఓటర్లు మొత్తం 2,59,926 మంది ఓటర్లు నమోదు అయ్యారు. నల్గొండ నియోజకవర్గంలో 1,22,222 మంది పురుష ఓటర్లు, 1,29,133 మంది మహిళా ఓటర్లు 56 మంది థర్డ్ జెండర్స్ 80 మంది సర్వీస్ ఓటర్లు మొత్తం 2,51,411 నంది ఓటర్లు నమోదు అయ్యారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో 1,16,222 మంది పురుష ఓటర్లు, 1,21,313 మంది మహిళా ఓటర్లు 26 మంది థర్డ్ జెండర్లు 113 మంది సర్వీస్ ఓటర్లు మొత్తం 2,37,561 మంది ఓటర్లు నమోదు అయ్యారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో 1,16,278 మంది పురుష ఓటర్లు 1,21,300 మంది మహిళా ఓటర్లు 19 మంది థర్డ్ జెండర్స్ వందమంది సర్వీస్ ఓటర్లు మొత్తం 2,37,597 మంది ఓటర్లు నమోదు అయ్యారు. ఓటర్ల తుది జాబితా విడుదల చేసిన నేపథ్యంలో ఓటర్లు తమ పేరును ఓటర్ల జాబితాలో ఉందా లేదా పరిశీలన చేసుకోవాలని అధికారులు అంటున్నారు. పేరు లేకపోతే తిరిగి ఓటరుగా నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ మేరకు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాల మాయాదేవి జిల్లాల ఓటర్ నమోదు అధికారులతో తుది ఓటరు జాబితా పై సమీక్ష సందర్భంగా తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన వారందరినీ ఓటర్లుగా నమోదు చేయించాలని సూచించారు. ఇంకా ఓటర్లుగా నమోదు చేసుకునే అవకాశం ఎన్నికల సంఘం ఇవ్వడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఓటర్లు సంఖ్య పెరగనుంది. ఈ మేరకు బూతు లెవెల్ ఆఫీసర్లు గ్రామాల్లో అర్హులందరినీ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని సూచిస్తున్నారు. అధికారులు ఎన్నికలకు అన్ని సిద్ధం చేశారు. ఇక గ్రామపంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ రాగానే రాగానే మూడు విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఈసారి గ్రామపంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో జరుపుతామని రాష్ట్ర ఎన్నికల సంఘం ముందే ప్రకటించిన సంగతి తెలిసిందే.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు పాటుపడదాం

### -ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పేర్కొన్నారు. ముంబై పర్యటనలో భాగంగా రెండవ రోజు ముంబాయి దాదర్ లో గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సమాధి అయిన చైత్య భూమిని సందర్శించారు. బాబా సాహెబ్ అంబేద్కర్ సమాధి వద్ద పుష్పగుచ్చాలు ఉంచి కొవ్వొత్తులను వెలిగించి నివాళులు అర్పించారు.ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో పాటు నల్గొండ జిల్లా గొర్రె కాపరుల సహకార సంఘం మాజీ ఉపాధ్యక్షులు మల్లాపురం గ్రామ మాజీ సర్పంచ్ మంగ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రె జహంగీర్ ఉన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మార్గం లో నడుస్తూ ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. అంబేద్కర్ చైత్య భూమిని మహామహులు సందర్శించడం జరిగిందని, తాను చైతన్య భూమిని సందర్శించడం సంతోషకరంగా ఉందన్నారు.మహనీయులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమాధిని సందర్శించి నివాళులర్పించడం తనకెంతో ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు. సమాధిని సందర్శించడంతో నా జన్మ ధన్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం ప్రతినిధులు,గౌరవఆధ్యక్షులు జట్ట కృష్ణ, పుప్పాల సత్తయ్య, కుండే చంద్రయ్య,జూకంటి రామ్ చందర్, ముంబై కురుమ సంఘం అధ్యక్షులు గవ్వల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కేమిడి అనిల్, కోశాధికారి బంటు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఐల రామచందర్, కురుమ సంఘం సభ్యులు మోటే సిద్ధులు, పుప్పాల చిన్న సత్తయ్య, గాజర్ మల్లేష్, బోరెల్లి సిద్ధులు, మలుగా వెంకటేష్, కంచర గణేష్, బడికే మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గాలిలో కలుస్తున్న నిండు ప్రాణాలు

(మొదటి పేజీ తరువాయి..)

భూధాన్‌పోచంపల్లి, చౌటుప్పల్ మీదుగా విజయవాడ వెళ్ళే జాతీయ రహదారిపై తరుచూ రోడ్డు ప్రమాదాలకు గురై నిండు ప్రాణాలు గాలిలో కలుస్తున్నా ప్రమాదాలు చోటుచేసుకోవడానికి గల కారణాలను విశ్లేషించి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాల్సిన అధికార యంత్రాంగం చేతులు కాలినంక ఆకులు పట్టుకున్నారన్న చందనంగా వ్యవహరిస్తున్నారే తప్ప సమస్యలను శాశ్వతంగా పరిష్కరించకలేకపోతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డిశంబర్ 07న భూధాన్‌పోచంపల్లి సమీపంలో అత్యంత ప్రమాదకరమైన మూలమలుపు వద్ద ప్రమాద సూచికలు ఏర్పాటు చేయకపోవడమే కాకుండా నిత్యం ప్రాణగండంగా ప్రదేశంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడంతో కారు చెరువులోకి తీసుకుని వెళ్ళి ఐదుగురు యువకుల నిండు ప్రాణాలు గాలిలో కలిసాయి. దీనికి తోడు డిశంబర్ 21న జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు 2021 కట్టంగూర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు, అదే సంవత్సరం పీ.ఏ.పల్లిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో 9 మంది నిండు ప్రాణాలు గాలిలో కలిసాయి. తరుచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ప్రాణాలను బలి తీసుకుంటున్న రోడ్డు ప్రమాదాలను నివారించడానికి తీసుకోవాల్సిన చర్యలు చేపట్టకపోతుండడంతో తరుచూ జిల్లాలో రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని పంచాయతీరాజ్‌రోడ్డు సైతం నిత్యం యమగండాలను తలపించేలా మూలమలుపులు ఉన్నా కనీసం ప్రమాద సూచికలను ఏర్పాటు చేయకపోతున్నారే తప్ప సంబంధిత శాఖ అధికార యంత్రాంగంపై స్థానికులు దుమ్మెత్తి పోస్తున్నారు. ఉమ్మడి జిల్లా నల్గొండ జిల్లాలో 2023 -2024 సంవత్సరంలో సుమారుగా 4వేల రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటే అందులో 2వేల మంది ప్రాణాలు గాలిలో కలిసి పోయిన సంఘటనలు సైతం లేకపోలేదు. అదే యాదాద్రి భువనగిరి జిల్లాలో 2023వ సంవత్సరంలో రోడ్డు ప్రమాదాలు జరిగి 198 మంది, 2024 సంవత్సరంలో 192 మంది చనిపోయినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. 2023వ సంవత్సరంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో 367 మంది తీవ్రంగా గాయపడితే, 2024వ సంవత్సరంలో 397 మంది తీవ్రంగా గాయపడ్డట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ప్రభుత్వం ప్రతి యేటా జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలు, మాసోత్సవాలను నిర్వహిస్తున్న క్షేత్రస్థాయిలో రోడ్డు ప్రమాదాలు జరగడానికి గల కారణాలను విశ్లేషించకుండా మొక్కుబడిగా రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపడుతుండడంతో తరుచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. వాస్తవంగా రోడ్డు ప్రమాదాలు జరిగిన తరువాత 108 వాహనంలో క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించడం దగ్గర నుంచి ఆసుపత్రిలో చికిత్స చేయడంతో పాటు సంఘటన జరిగిన ప్రదేశంలో విచారణ చేసే అధికారుల వరకు ఎంతో ఖర్చు చేస్తున్నా రోడ్డు ప్రమాదాల నివారణకు మాత్రం సంబంధిత శాఖల అధికారులు శాశ్వత పరిష్కార మార్గాలను గుర్తించకుండా చేతులు దులుపుకుంటున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. మండలాల పరిధిలోని బీ.టీ. రోడ్లు సైతం మోకాళ్ళ లోతు గుంతలు ఏర్పడి తరుచూ రోడ్డు ప్రమాదాలకు గురై అనేక మంది మృత్యువాత పడుతున్నా గుంతలు పూడ్చే నాధుడే కరువయ్యారు. రోడ్డు నిర్మాణాలు చేపట్టే గుత్తేదారులు సైతం ఐదేండ్ల పాటు సదరు రోడ్డు మరమ్మత్తులను చేపట్టాల్సి ఉన్నా కొంతమంది గుత్తేదారులు మాత్రం చేసిన పనులకు బిల్లులు రావడం లేదని, చేతులు దులుపకుంటున్నారే తప్ప రోడ్లుకు ఇరువైపులా ఉన్న ముళ్లపొదలను సైతం తొలగించలేకపోతున్నారు. ఫలితంగా అనేక రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ప్రభుత్వం ఇటీవల జనవరి 01 నుంచి 31 వరకు రోడ్డు ప్రమాదంలో విలువైన ప్రాణాలు గాలిలో కలవకుండా ముందస్తు చర్యలు తీసుకోవడానికి క్షేత్రస్థాయిలోకి వెళ్ళి ప్రజలకు అవగాహన కల్పించాలని, రోడ్డు ప్రమాదాలు జరగడానికి గల కారణాలను క్షేత్రస్థాయిలో విశ్లేషణలు జరిపి సమగ్రమైన నివేదికలు ఇవ్వాలంటూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేసింది. ఇప్పటికైనా జిల్లా వ్యాప్తంగా నిత్యం మయగండంగా మారిన మూలమలుపులను సరిచేయడంతో పాటు ప్రమాద సూచికలను తక్షణమే ఏర్పాటు చేసి దినం ప్రాణగండంగా మారిన గతుకుల రోడ్లలో యుద్ధ ప్రాతిపదిక మీద మరమ్మత్తు పనులు చేసేలా ప్రభుత్వం ఏ మేరకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి రోడ్డు ప్రమాదాలను నివారిస్తుందో వేచి చూడాల్సిందే.

## శోకసముద్రంలో పిల్లాయిపల్లి గ్రామం

భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:



మండల పరిధిలోని పిల్లాయిపల్లి గ్రామం శోకసముద్రంలో మునిగిపోయింది. గత సోమవారం కారులో వెళ్తూ పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని ప్రేమ జంట ఆత్మహత్య పాల్పడిన ఘటన మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సమీపంలోని అవుటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డుపై జరిగిన ఘటన పోచంపల్లి మండలంలో కలకలం రేపింది. మృతి చెందిన యువకుడు పోచంపల్లి మండల పరిధిలోని పిల్లాయిపల్లి గ్రామానికి చెందిన పర్వతం అంజయ్య రెండవ కుమారుడు పర్వతం శ్రీరామ్. గత కొంతకాలంగా బీబీనగర్ మండలంలోని జమ్మిలాపేట్ గ్రామంలో నివాసం ఉంటూ చౌదరిగుడ మక్త సమీపంలో సైకిల్ స్టోర్ నిర్వహిస్తున్నాడు. కాగా గత మూడు సంవత్సరాల నుండి ఓ అమ్మాయిని ప్రేమించుకుంటున్నారు.దీంతో తన స్నేహితులు వీరి యొక్క ప్రేమ వ్యవహారం తెలియడంతో వీళ్ళ ఇద్దరిని బ్లాక్ మెయిల్ చేసి వారి నుంచి రూ.1.3లక్షలు, ఐదు గ్రాముల బంగారం తీసుకుని ఇంకా నాకు డబ్బులు కావాలని వేధించడం మొదలుపెట్టడంతో, కాగా తమ ప్రేమ వ్యవహారం బయటకు తెలిసిందని, వారిద్దరూ ఇబ్బందులు గురవుతూ మనస్థాపానికి గురై ఘట్కేసర్ దగ్గర అవుటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు పై వెళ్తూ పెట్రోల్ పోసుకొని కారులో నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. తమ కుమారుని మరణానికి కారణమైన వారిని కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ వ్యక్తం చేయడం జరిగింది. పర్వతం శ్రీరామ్ మృతదేహం స్వగ్రామం చేరుకోవడంతో కుటుంబసభ్యుల రోధనలు మిన్నంటాయి. వారిని ఓదార్చడం ఎవరి తరం కాలేదు. ఈ ఘటన చూపరులను కన్నీటిపర్యంతానికి గురి చేసింది.

## క్షతగాత్రులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

పెద్దకందుకూరు ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్ కంపెనీ లిమిటెడ్‌లో ఇటీవల సంబవించిన భారీ పేలుడులో గాయపడిన కార్మికుడిని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్ రెడ్డి



పరామర్శించారు. క్షతగాత్రుడి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. అతని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే సునిత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఇంటర్నల్ ఇంజురీస్(గాయాలు) ఏమీ లేవని, బాడీ అంతా కూడా సిటీ స్కాన్ చేయించామని, కాలిన గాయాలకు ప్లాస్టిక్ సర్జరీ చేస్తామని డాక్టర్లు చెప్పడం జరిగిందన్నారు. ప్రకాష్ త్వరలోనే కోలుకుంటాడని ఆశాభావం వ్యక్తం చేశారు. రామాజీపేట సర్పంచ్ మొగిలిపాక రమేష్ నిత్యం అంటే మూడు రోజులుగా పేషంట్ తోనే ఉంటూ కావాల్సిన సేవలు అందిస్తున్నారని తెలియజేశారు.

# శ్రీవెంకటేశ్వరుని వైభవంగా సుదర్శన హోమం

మేళ్లచెరువు జనవరి 7 ప్రభాతవార్త

శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా



మంగళవారం సుదర్శన హోమములు, పూర్ణాహుతి, 23వ తిరుప్పావై పాశురపఠనములు, పారాయణములు వైభవంగా జరిగాయి. మేళ్లచెరువులో వేంచేసియున్న శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీరామ మందిరంలో అష్టదళ పాద పద్మారాధన సేవ ఉత్సవం, తిరుప్పావై పాశురపఠనములు, పారాయణములు, సప్తహారతులు, అమ్మవార్లకు అష్టోత్తర శతనామ కుంకుమార్చనలు, దైవ నామస్మరణ భజనలు, పల్లకీ సేవలు, గుడి సేవలు, మంగళ నీరాజనములు, మంత్రపుష్పములు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. రేవూరులో వేంచేసియున్న శ్రీరుక్మిణి, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో,



కందిబండలో వేంచేసి యున్న శ్రీభూనీళ సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండరామాలయంలో, శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో, రామాపురం లో వేంచేసియున్న శ్రీసీతారామాలయంలో ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కార్యనిర్వహణ అధికారులు గుజ్జుల కొండారెడ్డి, నాగెళ్ల శంభిరెడ్డి, ఆలయాల అర్చకులు నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, తరుణ్‌దత్, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, వెట్టూరి వాసుదేవాచార్యులు, వేదాంతం వరప్రసాదాచార్యులు, తిరునగరు వెంకటకేశవాచార్యులు, శ్రీనివాసాచార్యులు, లక్ష్మీనర్సింహాచార్యులు, జోష్యుల శ్రీరామచంద్రమూర్తి, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, బొర్రా రాజగోపాలం, మారేపల్లి పవన్‌కుమారాచార్యులు, చీమలకొండ నాగ వరప్రసాదశాస్త్రితోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## రామాంజనేయుతండాలో ఇందిరమ్మ ఇండ్ల సూపర్ చెక్

మేళ్లచెరువు జనవరి 7 ప్రభాతవార్త



మండలంలోని రావ రాంజనేయతండాలో మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల సర్వే కార్యక్రమంలో భాగంగా 10 ఇండ్లను ఎంపిడీవో ఖాజా అజ్గర్ అలీ సూపర్ చెక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి యతిరాజపురంతండాలో 10 ఇండ్లను సూపర్ చెక్ చేశారు. తదుపరి మంగలికుంటతండాలో 10 ఇండ్లను సూపర్ చెక్ చేశారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక కార్యదర్శులు చెక్కెర రాజశేఖర్‌రెడ్డి, గోరుగంటి దీప్తి, బాణోతు సునితతోపాటు గ్రామ పంచాయితీల సిబ్బంది, ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అందిస్తున్న సేవలు అభినందనీయం

నార్కట్‌పల్లి, జనవరి 7 ప్రభాతవార్త



మనం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అందిస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని, ఈ సేవలను తాను చరవాణి ద్వారా తెలుసుకుని ఎంతో సంతోషించానని, ఇటువంటి సేవలను కొనసాగించాలని నార్కట్‌పల్లి ఎస్సై క్రాంతి కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో "మనం" స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు టి.జి.లింగంగౌడ్ ను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా సంస్థ కరపత్రాన్ని అందించి సేవా కార్యక్రమాలను వివరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## రమేష్‌కు నివాళులు అర్పించిన నాయకులు


నార్కట్‌పల్లి, జనవరి 7 ప్రభాతవార్త

పట్టణానికి చెందిన చిక్కుల రమేష్ ప్రథమ వర్ధంతి సందర్భంగా మాజీ జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య ఆ కార్యక్రమానికి హాజరయి రమేష్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట స్థానిక నాయకులు, గ్రామస్థులు ఉన్నారు.



## యువత పార్టీకి అండగా ఉండాలి

నార్కట్‌పల్లి, జనవరి 7 ప్రభాతవార్త



యువత పార్టీకి అండగా ఉండి రానున్న ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. నార్కట్‌పల్లి బిఆర్ఎస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు పుల్లెంల వెంకట్ ఎర్రవెల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్యతో కలిసి కేసీఆర్‌కు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఉత్తరగిరి నృసింహుని కళ్యాణోత్సం

నార్కట్‌పల్లి, జనవరి 7 ప్రభాతవార్త



మండలంలోని మాంద్ర కక్కిరేణి శివార్లలో నార్లగుట్టపై స్వయంభువుగా నెలవైఉన్న శ్రీశ్రీ ఉత్తరగిరి కరుణ లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానంలో ఈ నెల 10 వ తేదీన వైకుంఠ ఉకాదశి సందర్భంగా శ్రీ స్వామి వారి కళ్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు ఉత్తరవల్లి నర్సింహాచార్యులు తెలిపారు. నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం ఉత్సవాలకు విచ్చేయనున్నారని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపా కటాక్షాలకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

## నియోజకవర్గంలోనే కాదు రాష్ట్ర స్థాయిలో రాణించాలి

నార్కట్‌పల్లి, జనవరి 7 ప్రభాతవార్త



మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో ఛాలెంజ్ యూత్ ఆధ్వర్యంలో నకిరేకల్ నియో.కవర్గ క్రికెట్ టోర్నమెంట్‌లో మంచి ప్రతిభ చూపించి గ్రామస్థాయిలోనే కాదు రాష్ట్రస్థాయిలో కూడా రాణించి నియోజకవర్గం పేరును మారుమ్రోగించాలని కోరారు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లందుల లింగస్వామి (కిట్టు) కిట్టు అన్నారు. మంగళవారం గ్రామానికి చెందిన రాంనగర్ టీం యువతకు ప్రోత్సాహం అంది ంచడానికి క్రికెట్ బ్యాట్లను అందించారు. భవిష్యత్తులో ఎటువంటి సమాయ సహకారాలు కావాలన్నా అందిస్తానని హామీ ఇచ్చారు. లింగస్వామి ప్రోత్సాహం పట్ల టీం సభ్యులు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## తెలంగాణ నుండి సీటు సాధించినందుకు శుభాకాంక్షలు

నార్కట్‌పల్లి, జనవరి 7 ప్రభాతవార్త

ఎంతో ప్రతిష్టాత్మకమైన రాష్ట్రీయ ఇండియన్ మిలటరీ కాలేజ్ (ఆర్ఐఎంసి) లో తెలంగాణ రాష్ట్రం నుండి ఉన్న ఒకే ఒక్క సీటును మండలంలోని గుమ్మలబావి గ్రామానికి చెందిన దోనాల కరుణాకర్ రెడ్డి కుమారుడు ఫణీధర్ రెడ్డి తన కృషితో సాధించారు. దేశం మొత్తంలో కేవలం 36 సీట్లు మాత్రమే ఉన్న ప్రతిష్టాత్మకమైన ఆర్ఐఎంసిలో చోటు దక్కించుకోవడం ఫణీధర్ ప్రతిభకు నిదర్శనమని, తన ప్రతిభ అసాధారణమైనదని అభినందించారు మండల నాయకులు రేగట్టె నవీన్ రెడ్డి. తాను భవిష్యత్తులో ఎంతో ఎత్తుకు ఎదగాలని అభిలాషించారు. మంగళవారం ఫణీధర్‌ను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు.


**PUBLIC NOTICE**

The general public are hereby informed that **Smt. Bodasu Kamalamma, W/o. Bodasu Mallaiah** has approached M/s Shriram Finance Ltd, Chikadpally Branch, Hyderabad for depositing his title deed vide Registered Gift Deed Vide Doct.No. 8267 of 2024, dated 23-11-2024, by way of equitable mortgage in respect of schedule property for securing their future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within **(7) Seven days** from today, failing which the loan amount will be sanctioned to **Smt. Bodasu Kamalamma, W/o. Bodasu Mallaiah** and no claim or objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

**SCHEDULE OF THE PROPERTY**

All that the House No.3-45, Assessment No.426, Constructed with Brick Walls with R.C.C. Roof, Builtup area 781.00 Sq.Fts., covered with R.C.C. Roof Ground Floor, Total admeasuring an area of (Including builtup area and open place) 156.00 Sq.Yds., or equivalent to 119.54 Sq.Mts., situated at Peepalpahad Village, Choutuppal Mandal, Nalgonda District, Telangana State and bounded by:-
NORTH: 12' Wide Road, SOUTH: 5' Wide Road, EAST: House of Bodasu Chandraiah, WEST: House of Varikuppala Yadagiri.

**For Nomos Vistas, The Lawyers, Govardhan Venu, Advocate & CEO**
# Shiva Shakti, H.No. 8-2-684/3, Plot No. 80, Road No. 12, Near GHMC Ward Office, Ministers Colony, Banjara Green Colony, Hyderabad, Telangana 500034.
**Mob: +91-9849091266**

# విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయం

### ఎమ్మెల్సీగా మరొకసారి మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించండి

### ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

**మునగాల జనవరి 7 ప్రభాతవార్త** విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతం కోసం శాసనమండలిలో కృషి చేస్తున్నానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు, 2025 మార్చి నెలలో నల్లగొండ ఖమ్మం వరంగల్ శాసనమండలి ఉపాధ్యాయ నియోజక వర్గానికి ఎన్నికలు నిర్వహిస్తున్న నేపథ్యంలోవారు మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక ఆదర్శ పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుడిగా ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు తన వంతు పాత్రని పోషించానని, దీనిలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల గురుకుల మోడల్ స్కూల్ ఉపాధ్యాయ బదిలీలు విషయంలో న్యాయపోరాటాన్ని నిర్వహించి ప్రభుత్వాన్ని ఒప్పించి బదిలీల సమస్యను పరిష్కరించడం జరిగిందని తెలిపారు , తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో మొదటి పిఆర్ సి ని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కూడా వర్తింపజేయడంలో, 180 రోజుల పరిస్థితి సెలవులు సాధించడంలో, కస్తూర్బా గాంధీ పాఠశాల యుఆర్ఎస్ లలో పనిచేసిన ఉపాధ్యాయ ఉద్యోగులకు వేసవి సెలవులతో సహా 12 నెలల జీతం వచ్చేలా తాను శాసనమండలి వేదికగా పోరాటం చేశానని తెలిపారు . ఉపాధ్యాయ ఉద్యోగ ఐక్యవేదికల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన పోరాటాలకు సైతం తాను మద్దతుగా నిలిచానన్నారు, రానన్న కాలంలో ఉపాధ్యాయుల పదోన్నతులపై కారుణ్య నియామకాలు, హెల్త్ కార్డులు,



ప్రభుత్వ పాఠశాలలన్నిటికీ ప్రత్యేక నిధుల కేటాయింపు, పెండింగ్లోఉన్న 4 డి ఏ లు విడుదల చేయించడంలో రాష్ట్ర ప్రభుత్వంతో పోరాడుతానని, గురుకు లాలు కస్తూర్బా గాంధీ పాఠశాలల ఉద్యోగుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు, రాబోయే ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల్లో టీఎస్ యుటి ఎఫ్ ఉద్యోగ ప్రజాసంఘాల మద్దతుతో తాను మరల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలబరిలో నిలుస్తున్నానని తెలిపారు. ఉపాధ్యాయులు తనకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు, ఈ సమావేశంలో టీపీఎస్వి రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కేప మంగ,మాజీ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ధనమూర్తి, స్థానిక ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ బూర సైదయ్య గౌడ్, ఆదర్శ పాఠశాలజిల్లా పరిషత్ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తపాలా శాఖ జీవిత బీమా పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

*మునగాల జనవరి 7 ప్రభాతవార్త*



తపాలా శాఖ జీవిత బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట జీవిత బీమా అభివృద్ధి అధికారి జింజిరాల. సైదులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో పోస్టల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మహార్యాలీ నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ద్వారా అందిస్తున్న గ్రామీణ తపాలా జీవిత భీమా ,తపాలా జీవిత బీమా పాలసీలు వాటి యొక్క లాభాలు , ఇన్సూరెన్స్ గురించి ప్రజలకు అవగాహన కల్పించినారు. గ్రామీణ తపాలా జీవిత బీమా పాలసీలు పూర్తి గవర్నమెంట్ ద్వారా అందిస్తున్నటువంటి ప్రజలకు ఉపయోగకరమై పాలసీలు ఇట్టి పాలసీలో చేరిన వారికి అత్యధికమైన బోనస్ ఇన్సూరెన్స్ గవర్నమెంట్ ద్వారా కల్పించబడుతుందన్నారు.పాలసీలలో ప్రీమియం తక్కువగా ఉండి బోనస్ ఎక్కువగా ఉంటుంది . దురదృష్టవశాత్తు ఎలాంటి మరణం సంభవించిన వారికి పాలసీ విలువలతో పాటు బోనస్ కూడా చెల్లించబడును అన్నారు.ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు ఉపయోగించుకోవాలని కోరినారు .ఈ కార్యక్రమంలో మునగాల ఎస్పీఎం దయాకర్, కొక్కిరేణి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ నరహరి, సనీల్, మునగాల సబ్ పోస్ట్ ఆఫీస్ అన్ని గ్రామాల బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్మాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## వినూత్నంగా రోడ్డు భద్రత నియమాలపై అవగాహన

*కోదాడ, జనవరి 7, ప్రభాతవార్త:*

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా మండల పరిధిలోని నల్లబండగూడెం వద్ద గల అంతర్రాష్ట్ర రవాణా శాఖ చెక్పోస్ట్ వద్ద వాహన దారులకు డ్రైవర్లకు వినూత్న పద్ధతిలో నియమాలను పాటించాలంటూ అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి సురేష్ రెడ్డి పాల్గొని కారు డ్రైవర్లు తప్పనిసరిగా సీటు బెల్టును ధరించాలని కోరుతూ, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని కోరుతూ వారికి పువ్వులను అందజేయడం జరిగింది భద్రతా నిబంధనలు పాటించడం వల్ల ప్రమాదా లను తగ్గించుకోవచ్చని ఆయన సూచించారు ఒక వ్యక్తి లేదా వ్యక్తులు వాహనాలు నడిపే సమయంలో చేసే తప్పిదాలు కొన్ని కుటుంబాలను బలిగొంటాయని, అందుకోసం వాహనాన్ని నడిపేవారు అన్ని రకాల జాగ్రత్తలు పాటించాలన్నారు. అదేవిధంగా వాహనాలను వినియోగించే



క్రమంలో సంబంధిత ధ్రువపత్రాలను వాహన యజమానులు లేదా డ్రైవర్లు తమ వెంటనే అందుబాటులో ఉంచుకోవాలన్నారు ఇన్సూరెన్సును పొల్యూషన్ ధ్రువ పత్రాలను ఎప్పటికప్పుడు రెన్యూవల్ చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ షేక్. రాజ మహమ్మద్, కే.శ్రీనివాస్ అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ సాయి ప్రసాద్, మరియు కానిస్టేబుల్స్ చిన్ని బాబు, దేవేందర్, జానకిరామ్, మరియు ఇతర సిబ్బంది నాగరాజు, రాజకుమార్, పాల్గొన్నారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు రూ. 20 లక్షలు విడుద

*నడిగూడెం, జనవరి 7, ప్రభాతవార్త*

నడిగూడెం మండలానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు చేయటం పట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బూత్కూరి వెంకటరెడ్డి హర్షం ప్రకటించారు. మండల ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను మండలంలోని రామపురం గ్రామంలో ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే స్పందించి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నిర్మాణానికి 20 లక్షలు రూపాయలు నిధులు కేటాయించడం పట్ల మండల నాయకులతో కలిసి కోదాడ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నడిగూడెం మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని నాయకులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, వల్లపురెడ్డి సురేందర్ రెడ్డి, పల్లా వెంకటరెడ్డి,పల్లపు శ్రీనివాస్, గుండు లింగరాజు,బొడ్డు గోవర్ధన్, వేల్పుల సోమయ్య, పోలగాని సైదులు, శ్రీరాముల శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## కోదాడ వార్త

## చెక్కుల పంపిణీ

*నడిగూడెం, జనవరి 7, ప్రభాతవార్త*



పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం లాంటిదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూతుకూరి వెంకట రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన గుజ్జా శ్రీనివాస్ కు 60 వేల రూపాయల చెక్ ను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుందని,ఈ ప్రభుత్వంలో ఎలాంటి పైరవి లేకుండా అర్హులైన వారికి ప్రతి సంక్షేమ పథకం అందిస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుజ్జా అంజి పాల్గొన్నారు

## ఘనంగా రంగనాథ స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు

*అనంతగిరి జనవరి 07 ప్రభాత వార్త :*



మండల కేంద్రంలోని శ్రీ రఘునాథ స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ ఉత్సవాల్లో భాగంగా స్వామికి మారి మలై విశేషం పారిసం సింహాసన పట్టుతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ తీగల నరసింహారావు మాట్లా డుతూ ఈనెల 10వ తారీకు ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీ రఘునాథ స్వామి ఆలయాలు ఉత్తర ద్వారంలో దర్శనం చేసుకుని భక్తుల అభిష్టాలను నెరవేర్చుకొని స్వామివారి అనుగ్రహం పొందాలనీ ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఈవో తుమ్మల చలపతి పాలకవర్గ సభ్యులు గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సూపర్ చెక్

*నడిగూడెం,జనవరి 7,ప్రభాతవార్త*



మండలంలోని ఈకే పేటలో ఇందిరమ్మ ఇళ్ల యాప్ వివరాల నమోదు సర్వే పై నడిగూడెం ఎంపీడీవో సయ్యద్ ఇమామ్ మంగళవారం సూపర్ చెక్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో నమోదు చేసిన వివరాలు పై రెండవ విడతగా సూపర్ చెక్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో ఆరు ఇండ్లపై సూపర్ చెక్ నిర్వహించడం జరిగిందన్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల సూపర్ చెక్ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శోభన్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన సేవలు

**బచ్చన్నపేట, జనవరి 7 (ప్రభాతవార్త) :**
ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన సేవలు అందిస్తున్నామని డిఎంఅండ్ హెచ్‌వో మల్లికార్జున్ రావు అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో ఉన్న వివిధ బ్లాక్‌లను



పరిశీలించి పేషెంట్‌లకు అందుతున్న వైద్యసేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు ధీటుగా మెరుగైన వైద్య సేవలను ప్రభుత్వ ఆసుపత్రులు అందిస్తున్నాయని పేర్కొన్నారు. మెరుగైన వైద్యసేవలు అందించే దిశగా కృషి చేయాలన్నారు. ఆసుపత్రికి వైద్యులు సకాలంలో విధులకు హాజరుకావాలని, ఉదయం 9గంటల వరకు ఆసుపత్రిలో ఓపి సేవలు ప్రారంభం కావాలని, ఆసుపత్రి సిబ్బందికి బయోమెట్రిక్ విధానం ద్వారా హాజరు నమోదు చేయాలని సూచించారు. ఆసుపత్రిలో మొదటికాన్పు జరిగే మహిళలకు సాధారణ ప్రసవం జరిగే విధంగా ప్రణాళి కాబద్ధంగా చర్యలు తీసుకోవాలని, అత్యవసర పరిస్థితులలో మాత్రమే మొదటి కాన్పులో సిజేరియన్ చేయాలని ఆస్పత్రి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సిఎహెచ్సి సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాస్, పిహెచ్సీ ఇంచార్జ్ డాక్టర్ సృజన, డాక్టర్ ప్రసన్న పాల్గొన్నారు.

## కామన్‌స్కూల్ విధానాలతోనే సామాజికన్యాయం

### - ఎంఈఓ మడిపల్లి ఐలయ్య

**నర్మెట, జనవరి 7 (ప్రభాతవార్త) :**
కామన్‌స్కూల్ విధానాల అమలుతోనే సామాజిక న్యాయం జరుగుతుందని నర్మెట మండల విద్యాధికారి మడిపల్లి ఐలయ్య అభిప్రాయం వ్యక్తంచేశారు. మంగళవారం మండలకేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్



(టీపీటీఎఫ్) క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం పేదలకు నాణ్యమైన విద్య అందించడానికి టీపీటీఎఫ్ వినూత్నంగా కార్యాచరణ చేపడుతుందన్నారు. నిరంతరం విద్యారంగం సమస్యలపై ఉద్యమించే టీపీటీఎఫ్ భవిష్యత్‌లో మరిన్ని ఉద్యమాలు చేపట్టి ఉపాధ్యాయులకు దగ్గర అవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నర్మెట జడ్పీహెచ్ఎస్ ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు నిమ్మ వాసుదేవరెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్శులు రామగుండం కనకయ్య, బత్తిని శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు దూడల రమేష్, కొయ్యడ శ్రీరాములు, ఉపాధ్యక్షులు కందుల నరహరి, మదూరి అంబదాస్, బి.రాజ్యలక్ష్మీ, పీఎస్‌హెచ్ఎం లక్ష్మీ, శౌరిల్లు, కల్పన, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ అందచేత

**చిల్పూర్, జనవరి 7 (ప్రభాతవార్త) :**
చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామానికి చెందిన పల్లపు శ్రీనివాస్ మనుమడు రిత్విక్ అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతుడగా వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి విషయం ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే స్పందించి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ.50 సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించి మంగళవారం ఆ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగురమేష్, మామిడాల లింగారెడ్డి, గడ్డమీది సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీబుగులు వేంకటేశ్వరస్వామికి అష్టదళ పాదపద్మారాధన పూజ

**చిల్పూర్, జనవరి 7 (ప్రభాతవార్త) :**
చిల్పూర్ మండలకేంద్రంలో మినీతిరుపతిగా ప్రసిద్దిగాంచిన శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి సన్నిధిలో మంగళవారం సందర్భంగా స్వామివారికి



108బంగారు పద్మాపుష్పలతో, అత్యంత వైభవంగా అర్చకులు పూజలు నిర్వహించారు. కార్యనిర్వాహణాధికారి బి.లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో దేవాలయ శాశ్వతధాత ట్రస్ట్‌బోర్డు చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, కిరణ్మయి దంపతులు ప్రత్యేక పూజ జరిపించారు. వివిధ గ్రామాల నుండి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించినారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ కే.మోహన్, అర్చకులు బి.రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## మైసమ్మ చెరువు నింపాలని ఎమ్మెల్యే కడియంను కలిసిన రైతులు

**చిల్పూర్, జనవరి 7 (ప్రభాతవార్త) :**
చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామ రైతులు ఎమ్మెల్యే కడియం శ్రీహరి నివాసంలో మంగళవారం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా మల్కాపూర్ గ్రామానికి సాగునీటి సమస్య



ఉందని ఎమ్మెల్యే కు తెలియచేశారు. మల్కాపూర్ శివారు పిచర, గుండ్లసాగర్‌శివారులో మల్కాపూర్ రైతులకు ఉపయోగం ఉన్న సాగునీటి చెరువు మైసమ్మ చెరువుకింద ఉన్న కుంటలు నింపడంవలన ఎగువప్రతానికి సుమారు వేయిఎకరాలకు నీరు అందడం జరుగుతుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరికి తెలియచేశారు. దీంతో ఎమ్మెల్యే స్పందించి మల్లన్నగండి కుడికాలువ నిండి నీటి జలకలతో, రైతులను ఆనందంపరిచేవిధంగా రైతులందరికి తోడుఉండి సహకరిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమం లో గుర్రాల వెంకట్‌రెడ్డి, పొలాపెల్లి రంజిత్ రెడ్డి, ఎన్.మల్లేశం, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పల్లాను కలిసిన కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి

**చిల్పూర్, జనవరి 7 (ప్రభాతవార్త) :**
చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామానికి చెందిన స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కోస్టేటర్, సాగునీటి సాధన కమిటీ కన్వీనర్ కేశిరెడ్డి మనోజ్ రెడ్డి మంగళవారం ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్ రెడ్డిని శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎగువ ప్రాంతాలకు సాగునీరు అందిస్తున్న సందర్భంగా కృతజ్ఞతలు తెలుపడం జరిగింది. కార్యక్రమంలో వీరితోపాటు స్టేషన్‌ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ రంగుహరీష్ గౌడ్, కుంభం రమేష్, బొల్లు బిక్షపతి, మోతె రజినికాంత్, గాలి ప్రవీణ్, రచ్చరవి, కొయ్యడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## వసతి గృహాలు పరిశుభ్రంగా ఉంచాలి

### -అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

**స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి 7 (ప్రభాతవార్త) :**
మరమ్మత్తులు వేగవంతంగా చేపట్టాలని, వసతి గృహాలు నిరంతరం



పరిశుభ్రంగా ఉంచాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ స్టేషన్‌ఘన్పూర్ డివిజన్‌కేంద్రంలోని ఎస్సి బాలుర, బాలికల వసతిగృహాల నిర్వహణ తీరును స్వయంగా సందర్శించి పరిశీలించారు. వసతిగృహాల ఆవరణ ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం భోజనశాలను సందర్శించారు. మరమ్మత్తులు ఉంటే వెంటనే చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. తదనంతరం సముద్రాల గ్రామంలో పర్యటించి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డ్‌ల నిర్వహణతీరును పరిశీలించి సక్రమంగా నిర్వహించాలన్నారు. నర్సరీని సందర్శించి మొక్కలకు సంబందించిన బ్యాగ్‌లను పరిశీలించి ఫిల్లింగ్ సరిగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, పంచాయతీ రాజ్ డి.ఈ., ఈ.ఎస్.ఏపీఓ తదితరులు పాల్గొన్నారు.

## రైలుకింపడి వ్యక్తి ఆత్మహత్య

**రఘునాథపల్లి, జనవరి 7 (ప్రభాతవార్త) :**
రైలుకిందపడి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రఘునాథపల్లి



రైల్వేస్టేషన్ సమీపంలో మంగళవారం చోటుచేసుకుంది. జీఆర్పీ పోలీసుల కథనం ప్రకారం.. రఘునాథపల్లి మండలంలోని కుసుంబాయితండ గ్రామ పంచాయతీ పరిధిలోని రామన్నగూడెంకు చెందిన మరాటి యాదగిరి (56) అనే వ్యక్తి రఘునాథపల్లి రైల్వే స్టేషన్ సమీపం రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు వ్యవసాయ కూలీ పనులు చేస్తూ జీవనోపాధి పొందేవాడని, మృతుడికి భార్య, పిల్లలు ఎవరు లేరని రామన్నగూడెం వాసులు తెలిపారు. జీఆర్పీ పోలీసులు మృతదేహాన్ని జనగామ జిల్లా ఆస్పత్రి మర్చూరికి తరలించాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ రమణారెడ్డి తెలిపారు.


## కళాశాల విద్యార్థులకు మెడిటేషన్

**గూడూరు, జనవరి 7, (ప్రభాతవార్త)**
త్వరలో జరగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని తగ్గించి పరీక్షలకు సిద్ధం చేసే దిశగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెడిటేషన్ శిక్షణ ఇచ్చారు. ఈ మేరకు మంగళవారా ఆ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో మహబూబాబాద్ ప్రభుత్వ బాలికల కళాశాల అధ్యాపకుడు ఎం కుమార్ విద్యార్థులతో మెడిటేషన్ సాధన చేయించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పరుశురాములు మాట్లాడుతూ పరీక్షల ముందు విద్యార్థులకు చదివింది గుర్తుండాలంటే యోగా తప్పని అవసరంగా చేసుకోవాలన్నారు. హెల్ప్ కార్యక్రమంలో భాగంగా ఈ మెడిటేషన్ సాధన ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కోచ్‌గా వచ్చిన లెక్చెరర్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.



# యువతకు విద్య,ఉపాధికి మార్గదర్శకం డాన్‌బోస్కో సంస్థలు

...కరస్పాండెంట్ ఫాదర్ రాజేష్



**చండూరు,జనవరి7,ప్రభాతవార్త:** యువతకు విద్యను,ఉపాధికి మార్గ దర్శకాన్ని చూపిస్తూ డాన్‌బోస్కో సంస్థలు వారికి మెరుగైన జీవితాలను ప్రసాదిస్తు న్నట్లు డాన్‌బోస్కో కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ రాజేష్ అన్నారు. జనవరి 31న డాన్‌బోస్కో పండుగ సందర్భంగా బోస్కోమాసం కార్యక్రమాలను మంగళవారం ఆయన పావురాన్ని ఎగురవేసి క్రీడా జ్యోతిని వెలిగించి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఫాదర్ రాజేష్ మాట్లాడుతూ 2శతాబ్దాల క్రితం డాన్‌బోస్కో జననంతో ఏర్పాటైన డాన్‌బోస్కో సంస్థలు యువతకు మార్గదర్శకంగా నిలిచి,వారికి మెరుగైన జీవితాలను ప్రసాదిస్తుందని కొనియాడారు. కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ బాలశౌరిరెడ్డి మాట్లాడుతూ డాన్‌బోస్కో వర్ధంతి సందర్భంగా ఈ బోస్కోమాసంలో విద్యార్థులకు ఆటపాటలు,కళలు,సాహిత్యంవంటి వివిధ రంగాల్లో పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.విద్యార్థులు పోటీలలో పాల్గొని వారి ప్రతిభను చాటాలని కోరారు.అదేవిదంగా డాన్‌బోస్కో దిశా సంస్థ కోఆర్డినేటర్ ఫాదర్ జస్టిన్ కెరియర్ అండ్ గైడెన్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించి, ఇంటర్ విద్య తరువాత ఉన్న అవకాశాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దాడికి పాల్పడిన కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయాలి

...శివర్ల రమేష్ యాదవ్



**చింతపల్లి,జనవరి7,ప్రభాతవార్త:** బీజెపి కార్యాలయంపై దాడికి పాల్పడిన కాంగ్రెస్ నాయకులను వెంటనే అరెస్టు చేయాలని చింతపల్లి బిజెపి మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాంపల్లి బిజెపి ఆఫీస్ వద్ద జరిగిన ఘర్షణలో బిజెపి కార్యకర్తలు తీవ్రంగా గాయపడడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ధర్నా పేరు చెప్పి బిజెపి కార్యాలయంపై దాడి చేయడం సిగ్గు చేటని అన్నారు.దాడికి పాల్పడిన కాంగ్రెస్ నాయకులను వెంటనే అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎవరైనా ప్రశ్నిస్తే ,మాట్లాడితే దాడులు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారిందన్నారు.తమ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఒక పిలుపునిస్తే కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలన్ని నేలమట్టం కావడం ఖాయమని హెచ్చరించారు. దాడి చేసిన నాయకులను వెంటనే అరెస్టు చేయాలని,హత్యాయత్నం కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు.

# హ్యాండ్ బాల్ క్రీడలో రాణించాలి

*కట్టంగూర్, జనవరి 7, ప్రభాతవార్త*



ఉమ్మడి నల్లగొండ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 3 నుండి 12 వరకు చెరువు అన్నారం హై స్కూల్ గ్రౌండ్ లో ఉమ్మడి నల్లగొండ జిల్లా జూనియర్ బాలుర హ్యాండ్ బాల్ జట్టుకు నిర్వహిస్తున్న శిక్షణ శిబిరానికి ముఖ్య అతిథులుగా హాజరైన పాఠశాల ప్రధానో పాధ్యాయులు కందాల రమా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జట్టులోని టీం సభ్యులు ఈ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగ పరుచుకుంటూ హ్యాండ్ బాల్ క్రీడలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ, రాష్ట్రస్థాయి క్రీడలలో నల్లగొండ జిల్లా జట్టును ప్రథమ స్థానంలో నిలపాలని క్రీడాకారులకు తమ ఆశీస్సులను అందజేశారు. ఈనెల 18 నుండి 20 వరకు కరీంనగర్ జిల్లాలో జరిగే 46 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ బాలుర హ్యాండ్ బాల్ ఛాంపియన్‌షిప్ లో ఈ జట్టు పాల్గొంటుందని, ఉమ్మడి నల్లగొండ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతకాయల పుల్లయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రామ్మోహన్ రెడ్డి, శ్రీనివాస్, కోటిలింగం, నర్సింహ, లింగయ్య, సంపత్, జట్టు కోచ్ మహేష్ పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

**చిలుకూరు జనవరి 7 ప్రభాత వార్త** మండల పరిధిలోని సీతారామపురం కు గ్రామం కు చెందిన లారీ డ్రైవర్ శ్రీనివాస్ చారి ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు ఈ సందర్భంగా గ్రామం కు చెందిన తోటి లారీ డ్రైవర్లు ఓనర్లు యువకులు గ్రామ పెద్దలు మృతుని కుటుంబానికి మంగళవారం మృతుడి భార్య పిల్లలకు రు నలభై ఐదు వేలు ఆర్థిక సహాయం అందజేశారు అనంతరం మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లా ఉపేందర్ గన్న అజయ్ గన్న ప్రవీణ్ సత్యనారాయణ వీరయ్య ఆది సైదులు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు



# వీధి రౌడీల్లా రెచ్చిపోతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గున్నాల నాగరాజు



**కట్టంగూర్, జనవరి 7, ప్రభాతవార్త** నిరసన పేరుతో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంపై రాళ్లతో దాడి చేసి కార్యకర్తలను గాయ పరచడాన్ని బిజెపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గున్నాల నాగరాజు తీవ్రంగా ఖండించారు. ఈమేరకు మంగళవారం ఆయన కట్టంగూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్నామనే తల బిరుసుతో ఇలాంటి చిల్లర వేషాలు వేస్తే భారతీయ జనతా పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే చేతకాని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవస్థలను అడ్డుపెట్టుకొని గుండాల మాదిరిగా వ్యవహరిస్తే బిజెపి నాయకులు తరిమి కొడతారన్నారు. సంఘ విద్రోహ శక్తులతో పోరాడి నిలిచిన చరిత్ర గల భారతీయ జనతా పార్టీ కార్యకర్తల ముందు ఈ పిల్లి బిత్తిరి వేషాలు పనిచేయవని, పోలీస్ వ్యవస్థ అధికార పార్టీకి కొమ్ము కాయకుండా బిజెపి కార్యాలయం పై దాడి చేసిన ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించకుంటే జరిగే పరిణామాలకు బాధ్యత వహించవలసి ఉంటుందని నాగరాజ్ పేర్కొన్నారు.

# కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు

*నడిగూడెం, జనవరి 7, ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందని నడిగూడెం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పందిరి వెంకటరెడ్డి అన్నారు. కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా ఎన్నికైన నడిగూడెం గ్రామానికి చెందిన వేపూరి తిరుపతమ్మ సుధీర్ లను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మంగళవారం శాలువాలతో ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సుధీర్ పార్టీ కొరకు పనిచేసిన శ్రమ వృధా కాలేదన్నారు. కష్టపడి పని చేసి వ్యక్తిని గుర్తించి చైర్మన్ పదవి అప్పగించిన రాష్ట్ర మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సన్మానించిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలక వెంకటరెడ్డి,దున్న లింగయ్య, దున్నా పద్మ, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహేష్, సమద్, శ్రీకాంత్, శ్రీరామ్, రాహుల్, నరేష్, బంధువులు మహేష్,మధు,గోపి,సాయి, రాజా తదితరులు ఉన్నారు.

## మునుగోడు వార్త

# నూతన ఉపాధ్యాయులకు వేతనాలు ఇవ్వాలి

*చండూరు,జనవరి7,ప్రభాతవార్త:*

గత సంవత్సరం అక్టోబర్ 2023లో నూతనంగా ఉపాధ్యాయ వృత్తిలో నియమించబడిన ఉపాధ్యాయులకు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు చండూరు కాంప్లెక్స్ ద్వారా నూతన ఉపాధ్యాయులకు వేతనాలు ఇవ్వడం లేదని, కనీసం బిల్లులుకూడా చేయలేదని వారు వాపోతున్నారు. ఈ విషయంపై సరైన వివరణ ఇవ్వకుండా పైఅధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా రన్నారని ,బెదిరింపులకు కూడా గురిచేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా ఇంక్రిమెంట్ల విషయంలో ఉపాధ్యాయులను ఇబ్బందు లకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి బిల్లులు వచ్చేటట్టు చూడాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన ఆరేళ్ల

*మునుగోడు,జనవరి7,ప్రభాతవార్త:*



మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు మంగళవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పువ్వుల గుచ్ఛం అంద జేశారు. ఈ సందర్భంగా మునుగోడు గ్రామ అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించాలని, పెద్ద చెరువులోని కంపచెట్లను తొలగించి బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు ద్వారా చెరువును నింపాలని,పలు విషయాలను ఎమ్మెల్యేతో చర్చించానని, అందుకు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సానుకులంగా స్పందించారని సైదులు తెలిపారు.

# రైస్ మిల్లుల కాలుష్యం నుండి ప్రజలను కాపాడాలి

*కోదాడ, జనవరి 7, ప్రభాతవార్త:*



రైస్ మిల్లుల నుంచి వెలువడే కాలుష్యం నుండి తమను కాపాడాలని కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని తమ్మర,లక్ష్మీపురం కాలనీ ప్రజలు మంగళవారం సూర్యాపేట జిల్లా కలెక్టర్, నల్గొండ పొల్యూషన్ బోర్డు అధికారులను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ మాట్లాడుతూ కోదాడ,ఖమ్మం జాతీయ రహదారి పై ఉన్న శ్రీ లక్ష్మీ శ్రీనివాస, రాధాకృష్ణ, రాజ్యలక్ష్మి, శ్రీ లక్ష్మీ శ్రీనివాస ఇండస్ట్రీ, పార్ బాయిల్డ్ రైస్ మిల్లుల నుంచి వెలువడుతున్న మురుగునీరు, బూడిద వ్యర్థ పదార్థాలతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని శ్వాస కోశ సమస్యలు తలెత్తుతున్నాయని, అదేవిధంగా రోడ్డుపై వెళ్లే వాహనదారుల బూడిద కళ్ళలో పడి అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయని తెలిపారు. తాము మిల్లుల యజమానులను కలిసి ఎన్ని సార్లు విన్నవించినా సమస్యను పరిష్కరించడం లేదన్నారు. కావున అధికారులు వెంటనే స్పందించి మిల్లులను మూసి వేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సిరిపురపు హేమ, సట్టు వీరస్వామి, వెలిదే పద్మ, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## గంధ మల్ల మమత కు నివాళులర్పించి ఆర్థిక సహాయం అందజేసిన దైద రవీందర్

నకిరేకల్ ప్రభాతవార్త జనవరి 7



నకిరేకల్ మున్సిపాలిటీ కేంద్రంలోనిసీనియర్ కాంగ్రెస్ పార్టీనాయకులు (చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ నియోజకవర్గ అధ్యక్షుడు) గంధమల్ల జానయ్య గౌడ్ సతీమణి గంధమల్ల మమత అనారోగ్యంతో మృతిచెందగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి దాన సంస్కారాలకు ( 5000 ) రూపాయలుఆర్థిక సాయం అందజేసి కుటుంబ సభ్యులను ఓదార్చి దైద రవీందర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు

## ఎమ్మార్వో హిమబిందుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### ఆర్డిఓ నీ విన్నవించుకున్న బాధితులు. కుటుంబ సభ్యుల అభిప్రాయం లేకుండా ఆరు ఎకరాలు భూమి రిజిస్ట్రేషన్



**అనంతగిరి జనవరి 07 ప్రభాత వార్త :** వారసత్వంగా ఉన్న ఆస్తిని కుటుంబ సభ్యుల అభిప్రాయం లేకుండా అక్రమంగా 6 ఎకరాలు భూమిని రిజిస్ట్రేషన్ చేసిన అనంతగిరి ఎమ్మార్వో హిమ బిందుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అనంతగిరి మండలం గోండ్రియాల గ్రామానికి చెందిన నెలకుర్తి ఉషారాణి ఆర్డీవో సూర్య నారాయణ కి వినతి పత్రం మంగళవారం అందిం చారు. ఈ సందర్భంగా బాధితరాలు మాట్లాడుతూ అక్రమ రిజిస్ట్రేషన్ లో ఎమ్మార్వో అత్యుత్సా హం ప్రదర్శించి నిబంధనలకు విరుద్ధంగా పట్టా జారీ చేసిందని తెలిపారు. రిజిస్ట్రేషన్ కి ముందే కుటుంబ సభ్యుల అభిప్రాయం తీసుకున్న తర్వాతనే రిజిస్ట్రేషన్ చేయాలని ఫిర్యాదు చేసిన ఎమ్మార్వో చేతివాటం ప్రదర్శించిందని ఆరోపించారు.దీనిపై జిల్లా కలెక్టర్ ని కూడా కలిసినట్లు తెలిపారు.వారసుల అభిప్రాయం తీసుకోకుండా ఏ విధంగా మరో వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేస్తారని ప్రశ్నించారు.మరో ఆ ఎకరాలు సర్వేనెంబర్ కోదాడ రూరల్ పరిధిలో ఉండగా తాసిల్దార్ పట్టాదారి వారసులు లేకపోతే రిజిస్ట్రేషన్ చేయడం వీలుపడదని నిలిపివేయడం జరిగిందని ఆమె తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి ఎమ్మార్వోను సస్పెండ్ చేసి న్యాయం చేయాలని ఆమె కోరారు.

## విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం



**నార్కట్‌పల్లి, జనవరి 7 ప్రభాతవార్త** ఇంటర్మీడియేట్ విద్యార్థులలో విశయ పరిజ్ఞానం కళాశాల ప్రమాణాలు, విద్యా ప్రమాణాలు పెంపొందించడానికి వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పూర్తి సహాయ సహకారాలను అందిస్తామని ఇంటర్ విద్యా బోర్డు కమిషన్ జాయింట్ సెక్రటరి ఎల్.భీంసింగ్ అన్నారు.ఇంటర్ విద్యా బోర్డు కమిషనర్ నిర్దేశించిన 90 రోజుల యాక్షన్ ప్రణాళికను సమీక్షించడానికి ఆయన మంగళవారం నార్కట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు.తరచుగా అనుపస్థితి అవుతున్న విద్యార్థుల పట్ల ఎటువంటి కార్యాచరణను చేపడు తున్నారని అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతం కొనసాగుతున్న విద్యాబోధన పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.విద్యార్థులు తమకు పక్కా భవనం, ఫర్నీచర్ కొరత వంటి సమస్యలను తీర్చాలని విద్యార్థులు కోరారు.విషయాన్ని ఇంటర్ కమిషనర్ దృష్టికి తసుకువెళతామని ఆయన హామీ ఇచ్చారు.యాక్షన్ ప్రణాళికను పూర్తిగా అమలు చేసి వచ్చే పబ్లిక్ పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత శాతం తో పాటు అడ్మిషన్లను కూడా పెంచాలని సిబ్బందికి సూచించారు. కార్య క్రమంలో జిల్లా ఇంటర్ విద్యా అధికారి దస్రునాయక్, కళాశాల ప్రిన్సిపల్ మహమ్మద్ ఇస్మాయిల్, అధ్యాపక సిబ్బంది తదితరుల పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు లబ్ధి చేకూరుస్తాం

### నకిరేకల్ ఎమ్మెల్యే శ వేముల వీరేశం



**నకిరేకల్ ప్రభాతవార్త జనవరి 7** అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లలను కేటాయిస్తాం అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు, మంగళవారం నాడు నకిరేకల్ పట్టణంలోని ఓడీవీ కార్యాలయం నందు ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత శ్రీనివాస్, అధికారులు, ఎంపీడీవో చంద్రశేఖర్ మండల స్పెషల్ ఆఫీసర్ కిరణ్ కుమార్ మున్సిపల్ కమిషనర్ బాలయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నకిరే కంటి ఏసు పాదం స్థానిక కౌన్సిలర్ గాజుల సుకన్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగాల వెంకన్న గాదగోని కొండయ్య నకిరే కంటి నరేందర్ స్థానిక కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## అమృ త్ పథకం కింద నీళ్ల ట్యాంకు శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్మన్ రజిత శ్రీనివాస్ గౌడ్

నకిరేకల్ ప్రభాతవార్త జనవరి 7



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు నందు అమృత్ పథకం కింద మంచినీళ్ళు సరఫరా చేయుటకు గాను శ్రీ లక్ష్మీ నారాయణ రెడ్డి ఫంక్షన్ హాల్ సమీపంలో ఉన్న లేఅవుట్ నందు మున్సిపాలిటీకి కేటా యించిన స్థలంలో ట్యాంక్ నిర్మాణం చేయుటకు మున్సిపల్ చైర్మన్ రజిత శ్రీనివాస్ కొబ్బరి కాయ కొట్టి పునాది పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మురారి శెట్టి ఉమారాణికృష్ణమూర్తి కౌన్సిలర్ గాజుల సుకన్య బానోతు వెంకన్న పోతులసునిత రవీందర్ మున్సిపల్ ఏఈ గౌతంరాజు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమార్కులనుండి భూమిని కాపాడండి

### బాధితులకు న్యాయం జరిగేంతవరకు పోరాడుతాం

**నార్కట్‌పల్లి, జనవరి 7 ప్రభాతవార్త** మడలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో 14 మంది నిరుపేద కుటుంబాలకు చెందిన భూమి ఆక్రమణలకు గురయ్యిందని ఎన్ని సార్లు అధికారులకు విన్నవించినా చర్యలు చేపట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు బహుజన సమాజ్ పార్టీ జిల్లా కోశాధికారి మేడి వాసుదేవ్.గ్రామంలోని 414 సర్వే నెంబర్లో గల నాలుగు ఐదు ఎకరాల భూమి అన్యాక్రాంతమయ్యిందని అన్నారు.కొండూరు మల్లయ్య, ఏర్పుల భిక్షం, దాసారపు నరసింహ, సిరిపంగి రాములు, పిట్టల రామ లింగయ్య, బావండ్లపల్లి సైదులు, పాల లింగయ్య తదితరులకు 1980 లో తలో ఎకరం సీలింగ్ భూమిని పంచారు.అనంతరం ఇందిరమ్మ ఆర్బన్ కాలనీ కొరకు ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని నష్టపరిహారాన్ని కూడా చెల్లించలేదని, దీనిని అదునుగా చేసుకుని కొందరు ఆక్రమణదారుల కారణంగా అప్పటినుండి భూమి ఆక్రమణలకు గురవుతుందని అన్నారు. బాధితులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా తగిన న్యాయం చేయలేదు.బాధితుల పక్షాన నిలబడి వారికి న్యాయం జరిగేంతవరకు పోరాటం చేస్తామని భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సరిపంగి దిలీప్ కుమార్, సీనియర్ నాయకులు అశోక్, పాలె మహేశ్, వడ్డేపల్లి రాంబాబు, సిరిపంగి భూపాల్, నారపాక రాజు, దండు ప్రశాంత్, ఇంద్రకంటి లింగస్వామి, దండు ఎల్లయ్య, మేడి రామలింగయ్య బాధితులు తదితరులు పాల్గొన్నారు.






## సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

చిట్యాల రూరల్, జనవరి 07, ప్రభాతవార్త :



చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు తన నివాసంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం అందజేశారు. గుండ్రాంపల్లి గ్రామంలో జాతీయ రహదారికి ఇరువైపులా సర్వీస్ రోడ్డులోని డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని, సర్వీస్ రోడ్డును పొడిగించాలని, వాహనాల రాకపోకలకు నూతనంగా వెహికల్ అండర్ పాస్ (వీయూపీ) ను ఏర్పాటు చేయాలని, రహదారికి ఇరువైపులా బస్సు షెల్టర్లను ఏర్పాటు చేయాలని, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తిచేసి అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని, దరఖాస్తు చేసుకున్న వికలాంగుల, వృద్ధాప్య, వితంతు ఒంటరి మహిళ పింఛన్లను ఇప్పించాలని, గుండ్రాంపల్లి నుండి సుంకెనపల్లి మీదుగా వెల్లంకి వరకు బీటీ రోడ్డుకు మరమ్మతు పనులు చేయించాలని వినతిలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు బొడిగె సైదులు, గ్రామశాఖ కార్యదర్శి జిల్లా సత్యం, సహాయ కార్యదర్శి కేతరాజు అంజయ్య నాయకులు సీమ వెంకటేశం, పానుగుల్ల శివ పాల్గొన్నారు.

## మండలి చైర్మన్ గుత్తాకు న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

చిట్యాల రూరల్, జనవరి 07, ప్రభాతవార్త :



ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పల్లపు బుద్ధుడు, కోనేటి యాదగిరి, జనపాల శ్రీను, పోలగోని స్వామి, పాకాల దినేష్ లు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈకొత్త సంవత్సరంలో నిర్దిష్ట లక్ష్యాలను రూపొందించుకుని ప్రతిఒక్కరు తమ ఆశయ సాధనకై ముందుకు సాగాలని సూచించారు.

## సాంస్కృతిక పోటీలలో పాల్గొన్న విద్యార్థులు

నార్కట్‌పల్లి, జనవరి 7 ప్రభాతవార్త

ఈ నెల 12న నిర్వహించే జాతీయ యువజనోత్సవ వేడుకలలో భాగంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి సాంస్కృతిక పోటీలలో మహాత్మా గాంధీ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబర్చారు.ఫలితాలను ఈ నెల 12న ప్రకటించనున్నారు.పోటీలలో ఎంజియు విద్యార్థులు జె.మోహన్, మహేందర్, శ్యాంసుందర్, గణేష్, తరుణ్, శేఖర్, ప్రసాద్, మధు, సునీల్, నరేష్ లు ప్రాతినిధ్యం వహించారు.

# జాతీయ స్థాయిలో అమృత సింగ్ సాధించిన ఫస్ట్ ప్రైజ్ ను బహుకరించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

*నల్గొండ ప్రభాతవార్త జనవరి 7*

ఈ నెల 2 న న్యూఢిల్లీ నోయిడా లో నిర్వహించిన వరల్డ్ పవర్ లిఫ్టింగ్ కాంగ్రెస్ ఇండియా పోటీలలో ఓపెన్ కేటగిరీ 245 కిలోల విభాగంలో నల్గొండ జిల్లా కేంద్రం లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏ ఎం సి బ్యాంక్ మేనేజర్ సాగర్ అమృత్ సింగ్ మొదటి బహుమతి పొందడం పట్ల జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సాగర్ అమృత్ సింగ్ ను అభినందించారు. మంగళ వారం సాగర్ అమృత్ సింగ్ జిల్లా కలెక్టర్ ను జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో కలిసిన సందర్భంలోవరల్డ్ పవర్ లిఫ్టింగ్ కాంగ్రెస్ ఇండియా పోటీలలో జాతీయ స్థాయిలో సాగర్ అమృత్ సింగ్ సాధించిన ఫస్ట్ ప్రైజ్ ను ఆమె బహూకరించారు. ఎస్ బి ఐ లో బ్యాంక్ మేనేజర్ గా పని చేస్తూనే పవర్ లిఫ్టింగ్ లో రాష్ట్ర ,జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించడం అభినంద నీయ మన్నారు. కాగా సాగర్ అమృత్ సింగ్ పవర్ లిఫ్టరే కాకుండా పేరిణి,భరత



నాట్యం కళాకారుడు కూడా కావడం విశేషం.అంతేకాక సాగర్ అమృత్ కు 60 శాతం వినికిడి లోపం ఉంది.అయినప్పటికీ పవర్ లిఫ్టింగ్ లో అలాగే పేరిణి,భరతనాట్యం లో రాణించడం అభినందనీయమే.

## నల్లగొండ వార్త

# జిల్లాలో చైనా మాంజా వాడకం నిషేదం

నిబంధనలు విరుద్ధంగా విక్రయించిన వినియోగించిన కఠిన చర్యలు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్




**నల్గొండ ప్రతినిధి ప్రభాత వార్త జనవరి 7** చైనా మాంజా పతంగులకు వాడి పడేయడం వలన ప్రజలకు మరియు జంతువులకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంటుంది రాబోయే సంక్రాంతి సందర్భంగా జిల్లాలో చిన్నపిల్లలు,పెద్దలు సరద కొరకు ఎగరవేసే పతంగులకు నైలాన్,సింథటిక్ తో తయారు చేసినా చైనా మంజా వాడి పడేయడం వలన ప్రజలకు, పక్షులకు ప్రమాదాల వాటిల్లే అవకాశాలు ఉన్నాయని జిల్లా ఎస్పి ఒక ప్రకటనలో తెలిపారు. కావున జిల్లాలో చైనా మాంజా విక్రయాలు, వినియోగాల పైన ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందనీ,ఎవ్వరయిన నిలువ ఉంచిన, తయారుచేసిన, అమ్మిన, అమ్మడానికి ఎవ్వరయిన ప్రోత్సహించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడుననని తెలిపారు. చైనా మాంజను పతంగులకు వాడి బయట పడేసినట్లయితే అవి చెట్లకు, ఎలక్రిక్ తీగలకు తగిలి వేలాడి ప్రజలకు మరియు జంతువులకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని ఈ మాంజా తగిలి కొన్ని ప్రాంతాలలో ప్రమాద సంఘటనలు చోటుచేసుకున్నాయని తెలిపారు. కావున విక్రయదారులు ఎవ్వరయిన చైనా మంజా నిలువచేసిన, అమ్మిన, వాడిన డయల్ 100 కి గాని సమీప పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించగలరని వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడునని తెలిపారు.

# మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచాలి

**ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు బుడిగ వెంకటేష్**



**పెద్ద అడిశర్లపల్లి,07జనవరి ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు బుడిగ వెంకటేష్ అన్నారు, మంగళవారం నాడు గుడిపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రం లో ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు నిర్వ హించడం జరిగింది, ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రామావత్ లక్ష్మణ్,బుడిగ వెంకటేష్, మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం సంక్షేమ వసతిగృహాల విద్యార్థులకు మెస్ ఛార్జీలను ఎస్.ఎఫ్.ఐ పోరాటం ఫలితంగా పెంచారు. కానీ వసతిగృహాల విద్యార్థులే మధ్యాహ్నం భోజనం పాఠశాలలోనే చేస్తున్నారు. ఎస్.ఎఫ్.ఐ పోరాటాల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ లో చదివే విద్యార్థులకు మెస్ ఛార్జీలను పెంచడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెనూ పెంచకుండా ప్రైమరీ విద్యార్థులకు 4.97 పైసలతో 6,7,8 తరగతుల విద్యార్థులకు 7.45 పైసలతో 9,10 తరగతుల విద్యార్థులకు 9.95 పైసలతో భోజనాన్ని అందిస్తున్నారన్నారు. ఖైదీలకు 87 రూపాయలతో భోజనం అందించే ప్రభుత్వాలు నేటి బాలలే రేపటి పౌరులు అని చెప్పుకుంటూ దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటాయని గొప్పలుగా సభలలో చెప్పుకుంటున్న ప్రభుత్వ పెద్దలు ఈ దేశ భవిష్యత్తు మార్చే విద్యార్థులకు పది రూపాయల లోపు మధ్యాహ్న భోజనం పెట్టడం సిగ్గుచేటు అన్నారు. కాబట్టి తక్షణమే పేద విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపించకుండా మధ్యాహ్న భోజనం మెనూ ను పెంచాలని కోరారు. తక్షణమే విద్యాసంస్థలో ఉన్న సమస్యలను ప్రభుత్వ విద్యాధికారులు పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. మధ్యాహ్న భోజనం మెనూ పెంచుకుంటే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులతో ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రామావత్ చరణ్ శివ, మనోహర్ ఆంజనేయులు, యాదయ్య, సుందర్, సోమేశ్, వెంకటయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రజలు 108 సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**: జిల్లా వైద్యాధికారి**



**హాలియా, ప్రభాతవార్త, జనవరి 7:** ప్రజలు 108 సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్యాధికారి వై. మధు తెలిపారు. మంగళవారం హాలియాలో 108 వాహనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనంలో అత్యవసర పరిసరాలు వాటి పనితీరు సరిగా ఉందా లేదా అని పరిశీలించారు. అదేవిధంగా అత్యవసర మందుల ను చెక్ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన పెద్దవూర, నాగార్జునసాగర్, త్రిపురారం వాహనాలను కూడా అత్య వసర సమయంలో ప్రజలు ఉపయోగించుకోవాలని వారు సూచించారు.

# బిజెపి కార్యాలయం పై కాంగ్రెస్ దాడి దురదృష్టకరం

**తెలంగాణ నుంచి కాంగ్రెస్ ను తరిమే వరకు నిద్ర పోము**

**హామీలు నెరవేర్చకుండా దాడులు చేయడం సరికాదు**

**బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకూరి నరసింహ**

**దేవరకొండ, జనవరి 07, ప్రభాతవార్త:** బిజెపి కార్యాలయంపై కాంగ్రెస్ దాడి దురదృష్టకరమని, కాంగ్రెస్ పార్టీ కూడా బిఆర్ఎస్ లాగానే వ్యవహరిస్తుందని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకూరి నరసింహ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం బిజెపి పట్టణ అధ్యక్షులు గుండాల అంజయ్య ఆధ్వర్యంలో పట్టణంలో స్థానిక ఐబి వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ పతనం మొదలైందని, తెలంగాణ నుంచి కాంగ్రెస్ ను తరిమే వరకు నిద్రపోము అని, కచ్చితంగా కాంగ్రెస్ కు తగిన విధంగా జవాబు ఇస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతలు బిజెపి కార్యాలయంపై, బిజెపి నేతలపై కోడిగుడ్లు, రాళ్లతో దాడులు చేశారని ఆరోపిస్తూ ఆయన ఖండించారు. రాష్ట్ర పరిపాలన చేతకాక, ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలం వెలదీస్తూ రేవంత్ రెడ్డి యువకులను దాడులకు రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. తిరగబడి బిజెపి



కార్య కర్తలు కూడా దాడులు చేస్తే కాంగ్రెస్ నాయకులు రోడ్లమీద తిరగలేరని, బిజెపి కార్యకర్తల సహనాన్ని పరీక్షించవద్దని అన్నారు. దాడి చేసిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేదంటే జరిగే పరిణామాలకు ముఖ్యమంత్రి బాధ్యత వహించాలని అంకూరి నరసింహ హెచ్చరించారు. ఈ సమావేశంలో రెడ్డి శంకర్, అర్థం రమేష్, ఎర్ర బిక్షపతి, నాగేంద్ర, చిత్రం ఉదయ్ ఉన్నారు.

# ధైర్యంతో విజయశిఖరాలు అధిరోహించవచ్చు

**నడిగూడెం, జనవరి 7, ప్రభాత వార్త** విద్యార్థులు ధైర్యము దృఢమైన సంకల్పం ధ్యానంతో విజయ శిఖరాలను అధిరోహించవచ్చని హార్ట్ ఫుల్ నెస్ నిర్వాహకులు నారాయణరెడ్డి లక్ష్మీనరసింహాచార్యులు అన్నారు మంగళవారం నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ బోర్డ్ ఆదేశాల మేరకు విద్యార్థులు ఒత్తిడికి తలత్తకుండా విజయాలను చేరుకునేందుకు అవగాహన సదస్సు నిర్వహించారు ప్రిన్సిపాల్ విజయనాయక్ అధ్యక్షత వహించగా అధ్యాపకులు డాక్టర్ జానీ పాషా శ్రీధర్ మహేష్ డాక్టర్ కొల్లు శ్రీనివాస్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మోలిక వసతులు కల్పించాలి

**దేవరకొండ, జనవరి 07, ప్రభాతవార్త:** ప్రభుత్వం ఆర్భాటంగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లో మోలిక వసతులు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని సిపిఎం దేవరకొండ మండల కార్యదర్శి నల్ల వెంకటయ్య పేర్కొన్నారు. మంగళవారం సిపిఎం పార్టీ దేవరకొండ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డిఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బిజిలి లింగయ్య , ఎండి రహీం ,మైనం నరసింహ, పాతర బోయిన జ్యోతి,ఎండి షేక్ ఇక్బాల్ వలి, నామని భాగ్యమ్మ, ఎం యేసొబు, ఆర్ పాండు, రెడ్యా నాయక్, ఏసు జంగయ్య , రత్నమ్మ, కూరాకుల సత్తయ్య తదితరులు ఉన్నారు.



# పూలేను ఆదర్శంగా తీసుకొని మహిళలు ఎదగాలి



**హాలియా, ప్రభాతవార్త, జనవరి 7:** సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని మహిళలు ఎదగాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాల వెంకటేశం అన్నారు. పూలే జయంతిని పురస్కరించుకొని టీఎస్ యు టిఎఫ్ ఆధ్వర్యంలో అనుమల మండలం మారేపల్లి గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాల మహిళా ఉపాధ్యాయులు శ్రీ లక్ష్మీ, స్వర్ణలతను మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారిని శాలువాలు పూలమాలలతో సన్మానించి వారికి అందజేశారు. కార్యక్రమంలో మద్దెల ప్రసాద్, నాగయ్య, ముచ్చర్ల శ్రీనయ్య, పాఠశాల ఉపాధ్యాయులు చక్రవర్తి, రవి విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ క్రీడాకారులకు జెర్సీలు అందజేత

### బిజెపి జిల్లా నాయకులు తడిసిన మల్లారెడ్డి

*ఆత్మకూరు(ఎం) జనవరి 7 ప్రభాతవార్త :*

మండలంలోని తుక్కాపురం గ్రామంలో క్రికెట్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో పొన్నగాని రవీందర్,కానుగంటి మహేష్,బడికే కార్తీక్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంటుకు క్రీడాకారులను ప్రోత్సహిస్తూ భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు తడిసిన మల్లారెడ్డి క్రీడాకారులకు జెర్సీలను అందజేశారు.ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ యువకులు శారీరక దృఢత్వం కోసం ఆటలు ఆడాలని సూచించారు.యువత చేడు వ్యసనాల వైపు వెళ్లకుండా క్రీడా, సేవా కార్యక్రమాల్లో పాల్గొని ఉన్నత శిఖరాలను చేరాలని ఆకాంక్షించారు.జెర్సీల



అందుకున్న క్రికెట్ క్రీడాకారులు తడిసిన మల్లారెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మారుపాక అంజయ్య , బత్తుల నరసింహ,నెమ్మని గోపాల్, బద్దం మహేష్ రెడ్డి, ఆర్గనైజర్స్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలి

### తహసిల్దార్ కార్యాలయంలో వినతి

*భువనగిరి రూరల్ జనవరి 7 ప్రభాతవార్త :*

బీసీ డిక్లరేషన్ అమలు చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ,ఓబీసీ పట్టణ అధ్యక్షులు కట్కమోజు ఉషాకిరణ్ ఆధ్వర్యంలో బిసి డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని స్థానిక తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీల్లో భాగంగా కామారెడ్డి బహిరంగ సభలో మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ప్రతి సంవత్సరం బడ్జెట్లో 20వేల కోట్లు కేటాయిస్తామని ఇచ్చిన ఎన్నికల హామీలను వెంటనే అమలు చేసి ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షుడు దుర్గాపతి లక్ష్మీనారాయణ,జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, పదరాజు ఉమా శంకర్ రావు, నీలం రమేష్, ఆకుతోట



రాము, పట్టణ అధ్యక్షుడు రత్నాపురం బలరామ్, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాళ్లబండి కృష్ణచారితదితరులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలన

# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలిస్తున్న

### ఎంపీడీవో రాములు నాయక్

*ఆత్మకూరు ఎం జనవరి 7 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని సింగారం గ్రామంలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఎంపీడీవో రాములు నాయక్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్న ప్రతి ఒక్కరి వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు.

# వార్త దినపత్రిక క్యాలండర్ ఆవిష్కరణ

*అడ్డగూడూరు, జనవరి 07 ప్రభాతవార్త*



: వార్త దినపత్రిక ముద్రించిన 2025 నూతన సంవత్సర యాదాద్రి జిల్లా క్యాలెండర్ ను మంగళవారం కోటమర్తి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ స్థానిక రిపోర్టర్ తలపాక మహేష్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజల తరఫున వార్తలు ప్రచురించి వార్త దినపత్రిక మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ముందుగా అదే గ్రామంలో మాజీ జడ్పిటిసి శ్రీరాముల జ్యోతి మాతృమూర్తి చిప్పలపల్లి పెద్ద ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిగా ఆమె చిత్రపటానికి నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులను విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ అంజయ్య, మాజీ జడ్పిటిసి జ్యోతి అయోధ్య, మాజీ పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్వర్లు, నాయకులు విష్ణువర్ధన్ రావు, మండల కిరణ్, జక్కుల యాదగిరి, శ్రీరాముల నర్సయ్య, గజ్జెల రవి, బాలెంల మల్లయ్య, వెంకన్న, గిరి తదితరులు పాల్గొన్నారు.

# సైకాలజిస్ట్ ల సంఘం జిల్లా అధ్యక్షునిగా రాజశేఖర్

**కోదాడ, జనవరి 7, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర సైకాలజిస్టుల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షునిగా పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు చారు గుండ్ల రాజశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన మంగళవారం తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన సైకాలజిస్టుల సమావేశంలో రాజశేఖర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ,ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మోతుక్కూరి రామచందర్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నట్లు ఆయన తెలిపారు. సూర్యాపేట జిల్లాలో విద్యార్థులకు చదువు ఏకాగ్రతలపై అవగాహన కల్పిస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానని రాజశేఖర్ తెలిపారు.

# చిర్రగూడూరు బస్టాప్ వద్ద బస్సులు ఆపాలి

*అడ్డగూడూరు, జనవరి 07 ప్రభాతవార్త:*



తొర్రూరు నుంచి హైదరాబాద్ రాకపోకలు కొనసాగించే ఆర్టీసీ బస్సులు ఎక్స్ప్రెస్, డీలక్స్, సూపర్ లగ్జరీ చిర్రగూడూరు బస్టాప్ వద్ద ఆపాలని కోరుతూ మంగళవారం కోటమర్తి, చిర్రగూడూరు గ్రామస్తులు వరంగల్ ఆర్టీసీ డిపో రీజనల్ మేనేజర్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. గత కొంతకాలంగా చిర్రగూడూరు స్టేజి వద్ద బస్సులు ఆపకపోవడంతో ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాశం సత్యనారాయణ, చిత్తలూరి సోమనారాయణ, వేముల భిక్షం, చిత్తలూరి సోమన్న, ముద్రబోయిన లక్ష్మయ్య, గూడ శ్రీను తదితరులు పాల్గొన్నారు

# ప్రియాంక గాంధీ పై చేసిన వ్యాఖ్యలు వెనక్కు తీసుకోవాలి

**నడిగూడెం,జనవరి 7, ప్రభాతవార్త:**



జనవరి పార్టీ ఎంపీ ప్రియాంక గాంధీ పై బిజెపి నాయకుడు రమేష్ భిధురి చేసిన అనుచిత వ్యాఖ్యలు బహిరంగ క్షమాపణ చెప్పకుంటే బిజెపి నాయకులకు తగిన బుద్ధి చెబుతామని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గుండు మహేందర్ గౌడ్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ బిజెపి నాయకులకు మహిళల పట్ల ఎలాంటి గౌరవం ఉందో ఈ వ్యాఖ్యలతోనే అర్థం చేసుకోవచ్చన్నారు. నాడు ఇందిరాగాంధీ హయాంలో గాని రాజీవ్ గాంధీ , వైయస్సార్ , నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ మహిళలకు బ్రహ్మరథం పడుతూ రాజకీయంగా,ఆర్థికంగా మహిళలకు సముచిత స్థానం కల్పిస్తుంటే బీజేపీ ప్రభుత్వం మాత్రం మహిళలను కించపరుస్తూ మహిళలను స్వేచ్ఛగా, నిర్భయంగా తిరిగే పరిస్థితి లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. బిజెపి అధిష్టానానికి మహిళల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న రమేష్ భీధురిని వెంటనే సస్పెండ్ చేసి,యావత్ మహిళలోకానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేనియెడల తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి బిజెపి కేంద్ర మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలను తెలంగాణ రాష్ట్రంలో రోడ్లపై తిరగనివ్వనని హెచ్చరించారు.

# సంఘీభావ సభను విజయవంతం చేయాలి

**కోదాడ టౌన్ జనవరి 7 ప్రభాతవార్త.** ఈ నెల 11న హైదరాబాద్ లోని ఉస్మానియా విశ్వవిద్య లయం లో ఎస్ సి వర్గీకరణ కొరకు ని ర్వహిస్తున్న సాంఘిబావ ను విజయవంతం చేయాలని మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు. స్థానిక హుజూర్నగర్ రోడ్డు వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం నిర్యాహిచిన కార్యక్రమం లో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రంలో ఆ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# దాడికి పాల్పడిన వారిపై కేసులు నమోదు చేయాలి

*నార్కట్పల్లి, జనవరి 7 ప్రభాతవార్త*

ధర్నాల పేరుతో దాడులకు పాల్పడుతున్న కాంగ్రెస్ నాయకులను వెంటనే అరెస్టు చేసి కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు బిజెవైఎం రాష్ట్ర మాజి కార్యదర్శి పజ్జూరి వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజెపి కార్యాలయంపై దాడి చేయించడం సిగ్గుచేటని అన్నారు.ప్రశ్నించిన వారిపై దాడులు చేయడం హేయమైన చర్యల అన్నారు.తక్షణమే చర్యలు తీసుకోకపోతే దాడికి ప్రతిదాడి తప్పదని అన్నారు.నాంపల్లి బిజెపి కార్యాలయం వద్ద జరిగిన ఘర్షణలో బిజెపి కార్యకర్తలు గాయపడిన నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ బిజెవైఎం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.దాడికి పాల్పడిన వారిపై హత్యాయత్నం కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మడంల నాయకులు మేడబోయిన శ్రీనివాస్, వడ్డెగోని రామలింగం, విక్రం, నడింపల్లి శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా హనుమా చాలీసా పారాయణములు

*మేళ్లచెరువు జనవరి 7 ప్రభాతవార్త*

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా హనుమా చాలీసా పారాయణములు, సింధూరంతో,వివిధ రకాల పుష్పాలతో అలం కరణలు, సహస్రనామ అర్చనలు, అభిషేకములు, హారతులు, అన్న ప్రసాద వితరణ, దైవనామ స్మరణ భజనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యం త ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ శెట్టి రాజకుమార్,సుదర్శనం మోహన కృష్ణమాచార్యులు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఇంటి తాళాలు పగలగొట్టి 15 తులాల బంగారం, 30 తులాల వెండి -రూ.1.50లక్షల నగదు అపహరణ

## వివరాలు సేకరిస్తున్న క్లూస్ టీమ్

*మిర్యాలగూడ, జనవరి 7 ప్రభాతవార్త*

ఇంటికి వేసిన తాళం పగలగొట్టి..ఇంట్లో ఉన్న సుమారు రూ.12లక్షల విలువైన బంగారం, వెండితోపాటు నగదు అపహరించిన ఘ టన..మిర్యాలగూడ పట్టణంలోని కృష్ణామానసకాలనీలో మంగళవారం వెలుగు చూసింది.బాధితులు, మిర్యాలగూడ రూరల్ పోలీసులు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక కృష్ణమానసకాలనీకి చెందిన పదిరి వేణు ఈనెల5న ఇంటికి తాళం వేసి కుటుంబంతో సహా తిరుపతికి వెళ్లారు. తిరిగి మంగళవారం ఉదయం ఇంటికి చేరుకున్నారు. ఇంటిని పరిశీలించగాఇంటి మెయిన్‌డోర్, బెడ్రూరం గది తలుపులకు వేసిన లాక్ బ్రేక్ చేసి ఉండడాన్ని గమనించి రూరల్ పోలీసులకు సమాచారం అందించినట్లుచెప్పారు. ఇంట్లోకి ప్రవేశించిన దొంగలు అల్మారాను తెరిచి ఉన్న అందులో 15 తులాల బంగారం, 30 తులాల వెండి, రూ.1.50లక్షల నగదు చోరికి గురైనట్లు బాధితులు చెప్పారు. సంఘటన స్థలాన్ని మిర్యాలగూడ సిఐ వీరబాబు,



క్లూస్‌టీమ్ పోలీసులు సందర్శించి వివరాలను సేకరించారు. బాధితుడు వేణు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ పి.లోకేష్ తెలిపారు.

## తోపుచర్ల గ్రామంలో మెగా ఉచిత వైద్య శిబిరం అభినంధ నీయం

*.మాడుగులపల్లి, జనవరి 07 ప్రభాత వార్త*




మిర్యాలగూడ డిఎస్ పి రాజశేఖర్ రాజు :మారుమూల గ్రామీణ ప్రాంతప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు అన్నారు. మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామంలో "న్యూ జెరూసలేం మినిస్ట్రీస్ " ఆధ్వర్యంలో ఆశ్రయంహ్యాండ్ హాఫ్ హోప్ సహకారంతో. నిర్వహించిన మెగా ఉచిత వైద్యశిబిరాన్ని మంగళ వారం మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామీణ ప్రాంత ప్రజల కు మెరుగైన వైద్య సేవలను ఉచితం గా, అందించేందుకుముందుకువచ్చిన న్యూ జెరూసలేం మినిస్ట్రీస్,ఆశ్రయం హ్యాండ్ హాఫ్ హోప్ నిర్వహకులను డి.ఎస్.పి అభినందించారు. వీరి స్ఫూర్తితో గ్రామీణప్రాంత ప్రజలకు వైద్య సేవలందించేందుకు స్వచ్ఛంద సామాజిక సేవా సంస్థలు ముందుకు రావాలని ఆయన ఈ సందర్భంగా, పిలుపునిచ్చారు . గ్రామీణ ప్రాంతాల లో నిరాదరణకు గురై నిస్పృహతో రకరకాల జబ్బులతోసతమతమవుతున్న పేదలకు కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్యాన్ని అందించిన న్యూ జెరూషలేమ్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు , పాస్టర్ రెవ. జాన్ శాస్రి తీగల సంకల్పం అభినందనీయ మన్నారు.ఈ మెగా ఉచిత వైద్య శిబిరంలో తోపుచర్ల, ఇస్కబావి గూడెం ,సీత్యాతండ, గంద్రవాని గూడెం, కుక్కడం, తదితరగ్రామ పంచాయతీలకు చెందిన 500మంది కి, ఆశ్రయం అండ్ ఆఫ్ హోప్ కోఆర్డినేటర్ జయరాజు, హైదరాబాదు నుంచి వచ్చిన ప్రత్యేక వైద్యుల బృందం డా. రామచంద్ర , డా. భరత్ ,దంత వైద్యులు డా. మోనోజ్ఞ, డా. శ్రీకాంత్ , ఆప్తామాలజిస్ట్ శ్రీధర్, ఫార్మసిస్ట్ స్వామి, ఎక్సరే సామ్యూల్, ల్యాబ్టెక్నీషియన్ కుసుమ హ్యాండ్ ఆఫ్ హోప్ సిబ్బంది ఉచిత వైద్య పరీక్షలుఅందించి అవసరమైన రోగులకు ఎక్సరే బిపి షుగర్ నిర్ధారణ ఈసీజీ పరీక్షలు, కళ్ళజోళ్ళతో పాటు మందులను ఉచితంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో న్యూ జెరూసలేం చర్చి పాస్టర్ రెవ.జాన్ శాస్త్రి తీగల తో పాటు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. తోపుచర్ల మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి పరిసర ప్రాంతాలలోని పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించిన న్యూ జెరూసలేమ్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు రెవ. పాస్టర్ జాన్ శాస్త్రి తీగల కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## స్వర్గీయ అద్దంకి నాగేశ్వరావు ఆదర్శప్రాయుడు

*(మిర్యాలగూ డ జనవరి 7 తర్వాతవార్త*

జర్నలిస్టుల హక్కుల సాధన కోసం స్వర్గీయ నాగేశ్వరావు ఎంతో కృషి చేశారని ప్రముఖ వైద్యులు, సామాజికవేత్త డాక్టర్ జై రాజు అన్నారు. మంగళవారం నాగేశ్వరావు వర్ధంతి పురస్కరించుకొని స్థానిక ఎన్ఎస్పి క్యాంపు లోని ప్రెస్ క్లబ్లో ఆయన చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ ప్రెస్ క్లబ్ ఏర్పడడానికి ప్రధాన కారణం అద్దంకి నాగేశ్వరావు అని పేర్కొన్నారు. సీనియర్ జర్నలిస్టు హమీద్ మాట్లాడుతూ తన సహచరుడు అయిన అద్దంకి నాగేశ్వరావు మిర్యాలగూడ జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేశారని కొనియాడారు.వాడపల్లి రమేష్ మాట్లాడుతూ విలువలతో కూడిన జర్నలిజం కోసం పని చేశామని . ఉమ్మడిగా ఉంటూ శాంతి సంఘాలు ఏర్పాటు చేసిన ఘనత ఆనాటి జర్నలిస్ట్ అద్దంకి నాగేశ్వరావు కు దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అన్వేషి ఎడిటర్ అన్నెబోయిన మట్టయ్య.ప్రజాలహరి చిట్యాల శ్రీనివాసరావు. పయిలం ఎడిటర్ పేర్ల వెంకటయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం స్వర్గీయ నాగేశ్వరావు కృషి చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు లక్ష్మణ్ సాగర్. అలుగుబెల్లి వెంకట్, ఉమామహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## దాతృత్వం చాటిన ప్రభుత్వ ఉపాధ్యాయులు

*మిర్యాలగూడ. జనవరి 7 ప్రభాతవార్త*

పట్టణంలోని గాంధీ పార్క్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు దాతృత్వం చాటుకున్నారు. పాఠశాల 8వ తరగతి విద్యార్థి దాసరి సాత్విక్ ఇల్లు ప్రమాదవశాత్తు కాలిపోయిన విషయం తెలిసిన ఉపాధ్యాయ బృందం ఇంటిని సందర్శించి విద్యార్థి తల్లిదండ్రులకు రూ. 6 వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కురువ ఉపాధ్యాయులు ప్రవీణ్, రామ్ రెడ్డి, పార్వతి ,నిర్మల, వెంకటరమణ చారి, ఎలీషా, రమేష్, పద్మ ,సలీమా ,సరిత, రజిత, నిర్మల, సైదులు, వెంకన్న, సంధ్య, జ్యోతి, మధు, సౌమ్య, శ్రీనివాస్, కిరణ్ ,నాగమణి, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు దైద శ్రీనివాస్,అవిరెండ్ల సందీప్ కుమార్ చిలుముల చిన్న వెంకటి, కత్తుల,అవినాష్, దైద పవన్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ ఉద్యోగుల మండల కమిటీ ఎన్నిక

*నూతనకల్.. జనవరి 6 ప్రభాతవార్త.*



మాదిగ ఉద్యోగుల సమాఖ్య నూతన కమిటీలను మంగళవారం మండల కేంద్రంలో ఎన్నుకున్నట్లు ఆ రాష్ట్ర బాధ్యులు మిట్టగడుపు రామ్మోహన్ తెలిపారు మండల అధ్యక్షులుగా ఇరుగు ముత్తయ్య ఉపాధ్యక్షులుగా కాసర్ల అనిల్ ప్రధాన కార్యదర్శిగా ఏర్పుల లలిత మహిళా కార్యదర్శిగా నకిరేకంటి సరిత కోశాధికారిగా చెరుకు నాగేందర్ సహాయ కార్యదర్శిగా పరశురాములు ఎన్నుకున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో చింత జాన్ విల్సన్ పోలే పాక వీరమల్లు ఇరుగు సోమయ్య బాలయ్య యాదగిరి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు




## నేడు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

*త్రిపురారం. ప్రభాతవార్త:*

త్రిపురారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఈనెల 8న మధ్యాహ్నం 2 గంటలకు ఎమ్మెల్యే కుందూరు జయ వీర్ రెడ్డి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 72 మంది లబ్ధిదారులకు ఈ పథకం కింద చెక్కులు అందజేయనున్న లబ్ధిదారులు సకాలంలో హాజరు కావాలన్నారు.

## కేతావత్ శంకర్ నాయక్ కు ఎమ్మెల్సీ ఇవ్వాలి

*మాడుగులపల్లి, జనవరి 07 ప్రభాతవార్త*

గిరిజన బిడ్డ, కాంగ్రెస్ పార్టీ ప్రీతీ పాత్రుడు పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలు గా పార్టీ పటిష్టత కోసం పార్టీనే నమ్ముకొని సుదీర్ఘ కాలంగా ముందుండి పార్టీ అభివృద్ధికి,, మాజీ ఎమ్మెల్యే, స్వర్గీయా రాగ్యా నాయక్ తరువాత, పార్టీ కోసం అంతగా పనిచేసిన నాయకుడు మన నల్గొండ జిల్లా డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్.ఆయనకు అయన పార్టీ కోసం చేసిన కృషి ని గుర్తించి ఈ సారి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని, ఇప్పటికే జిల్లాకు రెండు పర్యాయాలు డిసిసి అధ్యక్షుడిగా పనిచేసారని. ఈసారి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని, అందుకు జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ మంత్రి కుందూరు జానా రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ మార్ రెడ్డి లు అందుకు సహకరించాలని, మాడుగులపల్లి మండలం గజలా పురం గ్రామ కాంగ్రెస్ యూత్ నాయకుడు సింగం కార్తిక్ కాంగ్రెస్ పార్టీ పెద్దలను కోరినట్లు తెలిపారు.

## అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి

*మిర్యాలగూడ. జనవరి 7 ప్రభాతవార్త:*

మిర్యాలగూడ మండల పరిధిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో20252026 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి ప్రవేశాల కొరకు ఫిబ్రవరి 1లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇంద్రావత్ కృష్ణ నాయక్ తెలిపారు. మంగళవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ ప్రవేశ పరీక్షల ద్వారా ఐదో తరగతిలోని పూర్తి సీట్లతో పాటు 6 నుండి 9వ తరగతి వరకు ఖాళీ సీట్లను భర్తీ చేసేందుకు అవసరమైన ధృ వపత్రాలతో ఇంటర్నెట్ కేంద్రంలో గాని, పాఠశాలలో నెలకొల్పిన సహాయ కేంద్రం లోగాని దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రజలకు సమాచారం కొరకు 9533363742 ను సంప్రదించాలన్నారు.

## యువ పాత్రికేయుడి హత్య అమానుషం

*మిర్యాలగూడ. జనవరి 7 ప్రభాతవార్త:*

సమాజంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలు, అన్యాయాలను ఎదిరించిన చత్తీస్ గడ్ లో ని యువ పాత్రి కేయు డి హత్య అమానుషమని మట్టి మనిషి వేనే పల్లి పాండురంగారావు అన్నారు. మంగళవారం స్థానికంగా ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ సినిమాలు జీవితాలను.. జీవితాలు సినిమాను ప్రభావితం చేస్తున్న ఏమో కానీ మనం మాత్రం మొద్దు పారి సున్నితత్వాన్ని కోల్పోతున్నామని, ఎక్కడ ఏం జరిగినా మనకేం పట్టలేదంటూ పాలకులు సభ్య సమాజం సిగ్గుపడేలా మానవత్వం మంటగలిపేలా జరుగుతున్న ఇలాంటి ఘటనలు నేటి నాగరిక సమాజానికి సిగ్గుచేట న్నారు. అవినీతి, అక్రమాలు, అన్యాయాన్ని ఎదిరించిన పాత్రికేయులను, న్యాయవాదులను, ప్రజా సంఘాల వారిని, అధికారులను అతి కిరాతంగా హత్య చేయడం దారుణమన్నారు. అభివృద్ధి పేరుతో జరుగుతున్నా అరాచకాలు విధ్వంసంలో భాగమేనని, ప్రజలు అప్రమత్తంగా ఉండి తమకోసం నిజాయితీగా పనిచేసేవాళ్లను కాపాడుకోవాలనన్నారు. న్యాయస్థానాలు సత్వరమేస్పందించి దోషులకు శిక్ష పడిన చూడాలన్నారు.

## నిబంధన అతిక్రమించి ప్రమాదాల బారిన పడవద్దు

నాగారం జనవరి 7 ప్రభాతవార్త

వాహనదారులు రోడ్డు భద్రత నియమ నిబంధనలు అతిక్రమించి ప్రమాదాల బారిన పడవద్దని నాగారం సర్కిల్ సిఐ రఘువీర్ రెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట జనగాం ప్రధాన రహదారిపై డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాల గురై ప్రాణాలు మీకి తెచ్చుకోవద్దని కోరారు. కుటుంబ పెద్దను కోల్పోతే ఆ కుటుంబం వీధిన పడుతుందని అన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలని



అన్నారు. రోడ్డు భద్రత నియమ నిబంధనలను అతిక్రమించినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వల్కి వెంకన్న కానిస్టేబుల్స్ నరసింహారావు రాము హోంగార్డ్ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.




## మున్సిపల్ సమస్యలపై సమావేశం

తిరుమలగిరి జనవరి 07 ప్రభాతవార్త.

తిరుమలగిరి మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ శాగంటి అనసూయ రాములు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. సమావేశానికి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు,జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ముఖ్య అతిథిగా హాజరైనారు. సమీక్షాసమావేశంలో రూ.30 కోట్ల నిధులతో నడుస్తున్న టి.యు.ఎఫ్.ఐ.డి.సి. పనులపై సమీక్షించారు.అలగే అమృత్ పథకం కింద రూ. 30 కోట్లతో కొనసాగుతున్న పనులపై సమీక్షించారు. పారిశుధ్య సిబ్బంది సమస్యలను పరిష్కరించారు. మున్సిపాలిటీ పరిధిలో త్రాగు నీటి సమస్యపై చర్చించారు. పలు పనులపైన, సమస్యలపైన సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వెంకట మణికరన్, కౌన్సిలర్లు, నల్గొండ డివిజన్ ఈ ఈ జి.సత్యనారాయణ, తహసిల్దార్ హరిప్రసాద్, ఎంపిడిఓ లాజర్, ఏఎంసి, ఏఇ కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి

.నూతనకల్.. జనవరి 7 ప్రభాతవార్త

.రోడ్డుపై ప్రయాణిస్తున్న ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించి ప్రమాదాలు జరగకుండా కాపాడబడాలని స్థానిక ఎస్సై మహేంద్రనాథ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై రోడ్డు భద్రత నియమాల పై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెంట్ ధరించి బైకులను నడపాలని,కారు,జీపు ఒంటి వాహనాలను నడిపేవారు సీటు బెల్టును కచ్చితంగా ధరించాలని,రోడ్డు నియమ నిబంధనలను అనుసరించి ప్రయాణించాలని అలాంటప్పుడే ప్రమాదాలను నివారించవచ్చని



సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, నాయకులు బద్దం ప్రశాంత్ రెడ్డి,ఆటో యూనియన్ సభ్యులు, ప్రయాణికులు,పోలీస్ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

## సేవలు అందించడంలో ముందుండాలి

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)



సూర్యాపేట మున్సిపాలిటీ నందు నూతనంగా వొచ్చిన వార్డు అధికారులు తమ సేవలను పట్టణ ప్రజలకొరకు ఉపయోగించి పట్టణాన్ని అభివృద్ధి పథంలో ఉంచాలి అని మున్సిపల్ ఛైర్మెన్ శ్రీమతి.పెరుమాళ్ళ అన్నపూర్ణ, మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ అన్నారు,మంగళవారం నాడు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపాల్టీ నందు నూతనంగా ప్రభుత్వము నియమించిన వార్డు అధికారుల ఒక్కరోజు ట్రయినింగ్ కార్యక్రమానికి హాజరు అయ్యి ట్రయినింగ్ నిర్వహించారు, కార్యాలయం నకు చెందిన సెక్షన్ అధికారులు వారి విభాగంలకు సంబంధించిన వార్డ్ అధికారులు చేయవలసిన పనుల గురించి ట్రయినింగ్ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఇ.ఇ. యం.కిరణ్,డిఇ సత్యారావు, సానిటరి ఇన్స్పెక్టర్ సారగాండ్ల శ్రీనివాస్, ఆర్వో కళ్యాణి,ఎ.ఇ.తిరుమలయ్య జూనియర్ అస్సిటెంట్లు ఎం.డి.గౌసుద్దీన్, ఎస్.ఎస్.ఆర్.ప్రసాద్, ప్రభుకుమార్,ఇంద్ల మనోజ్,హెల్త్ అస్సిటెంట్ సురేష్, బూర సతీష్, వసుంధర తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి


ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)



జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరగనున్న సిపిఎం రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి పిలుపునిచ్చారు. మంగళవారం ఎం వి ఎన్ భవన్ లో జరిగిన సిపిఎం టూ టౌన్ కమిటీ సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయాలని కుట్రలు చేస్తుందని అన్నారు ఢిల్లీలో రైతాంగం పండించిన పంటకు మద్దతు ధర ఇవ్వాలని ఉద్యమాలు నిర్వహిస్తుంటే మోడీ పట్టించుకోకపోవడం దుర్మార్గం అన్నారు గత సంవత్సరం రైతు వ్యతిరేక నల్ల చట్టాలపై పోరాటాలు నిర్వహించిన సందర్భంలో ఇచ్చినటువంటి హామీలను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు బిజెపి నాయకులు మహిళలను గౌరవించకపోను కించపరిచే విధంగా మాట్లాడటం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్రేగిపోయి దేశంలోని ప్రజాస్వామ్యాన్ని అపాశ్యం చేసే విధంగా పరిపాలన కొనసాగిస్తూ రాజ్యాంగాన్ని రాజ్యాంగ మూల స్తంభాలను ధ్వంసం చేయాలని కుట్రపూరిత ఆలోచనలు చేస్తుందన్నారు అడుగడుగునా మతోన్మాద భావజాలాన్ని నిప్పుకొని అంబేద్కర్ని అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమానపరిచే విధంగా మాట్లాడుతున్న బిజెపి విధానాలపై పోరాటాలు ఉదృతం చేయాలని పిలుపునిచ్చారు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం రాష్ట్ర మహాసభలలో చర్చించి భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేస్తామని తెలిపారు.సిపిఎం టూ టౌన్ కమిటీ సభ్యులు బోళ్ల వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం టూ టౌన్ కార్యదర్శి పిండిగ నాగమణి సిపిఎం టూ టౌన్ కమిటీ సభ్యులు బత్తుల వెంకన్న, ఉయ్యాల నగేష్ ముక్కెర్ల వెంకన్న కామ్రేడ్ శ్రీనివాస్ ఇరుగు రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల సర్వే పేరుతో పన్నులు వసూలు చేయడం సరికాదు

నూతనకల్.. జనవరి 7 ప్రభాతవార్త.



.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పి నేడు అదే ఇందిరమ్మ ఇండ్ల పేరుతో సర్వే నిర్వహిస్తూ ఇంటి పన్నులు వసూలు చేయడం సరికాదని బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి బత్తుల విద్యాసాగర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ అన్ని గ్రామాలలో పూర్తిస్థాయిలో సర్వే చేయకుండా గ్రామాలలో ఇంటి పన్ను కట్టిన వారికి మాత్రమే సర్వే నిర్వహించి ఫోటోలు తీస్తున్నారని, దీనివల్ల చాలామంది లబ్దిదారులు అప్పటికప్పుడు ఇంటి పన్ను కట్టలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, చాలామంది వలసలు వెళ్లి బతుకుతున్న వారు సర్వే కోసం ఇంటికి వచ్చి ఇంటిపన్ను కట్టే విషయం తెలవక వెనక్కి వెళ్లాల్సి వస్తుందని దీనివల్ల సర్వే పూర్తి స్థాయిలో ఎలా జరుగుతుందని, అధికారులు సర్వే గడువు పూర్తి అవుతుందని లబ్దిదారులను భయభ్రాంతులకు గురి చేసి బలవంతంగా పన్నులు వసూలు చేస్తున్నారని దీనివల్ల ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు ఎంపిక పథకం గ్రామాలలో ఇంటి పన్నులు వసూలు చేసే పథకంగా మారిందని అన్నారు.ఈ నిబంధన ప్రభుత్వం సర్వే చేసే ముందే ఇంటి పన్ను చెల్లింపు విధానాన్ని ప్రజలకు తెలియజేయాల్సి ఉండాగా అలా తెలియకుండా డైరెక్టా సర్వే పేరుతో ఇండ్లలోకి వచ్చి పన్నులు వసూలు చేయడం సరైన పద్ధతి కాదని, ఒకే ఇంట్లో రెండు మూడు ఫ్యామిలీలు ఉన్న అందరూ చెల్లించాలని చెప్పి నిబంధన ఉందని,అధికారులు మొహమాటం లేకుండా అందరి దగ్గర పన్నులు వసూలు చేస్తున్నారని దానివల్ల ఒక ఇంట్లో ఉన్న రెండు మూడు ఫ్యామిలీలు ఒక్క ఫ్యామిలీతోనే సరిపెట్టుకొని మిగిలినవారు బాధపడడం జరుగుతుందని, ఇప్పటికైనా ఇంటి పన్ను అనేటువంటి దానిని మరి ఏదైనా ఒకరోజు చెల్లించుకునే విధానాన్ని అధికారులు పాటించేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని, ప్రస్తుతం జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే పేరుతో కచ్చితంగా పన్ను చెల్లించాలని ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసమని, దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వలసలకు వెళ్లి సుదూర ప్రాంతాల నుండి సర్వే కోసం వచ్చిన వాళ్లు ఒక ఇంట్లో రెండు మూడు ఫ్యామిలీలుగా ఉన్నవాళ్లు ఇబ్బందులకు గురై సర్వే చేయించుకోలేని పరిస్థితిలో ఉన్నారని, అధికారులు మాత్రం సర్వే అప్పుడే పూర్తి అయిందని వాళ్ళని వదిలేయడం వల్ల ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంపిక పూర్తిస్థాయిలో ఎలా నిర్వహించినట్లు అవుతుందని, వెంటనే గడువు అనేది లేకుండా గ్రామాలలో ఉండే అన్ని కుటుంబాలను సర్వే చేసే విధంగా పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.

# బిజెపి రాష్ట్ర పార్టీ కార్యాలయం పై దాడి చేయడం హేమమైన చర్య

తుంగతుర్తి. జనవరి.7. ప్రభాతవార్త

బిజెపి రాష్ట్ర పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దాడి చేయడం హేమమైన చర్య అని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నదన్న అహంకారంతో బిజెపిరాష్ట్ర కార్యాలయం పై దాడి చేయడం కాంగ్రెస్ పార్టీ మూర్ఖపు ఆలోచన అని అన్నారు ఎంపీ చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పినప్పటికీ పోలీసులను అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ అరాచకాల ను సృష్టిస్తుందని దేశంలో అనేక రాష్ట్రాలలో బిజెపి అధికారంలో ఉందని అన్నారు బిజెపి శ్రేణులు కూడా తొందరపడితే కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలను కాంగ్రెస్ పార్టీ నాయకులను రక్షించడం ఎవరి వల్ల కాదని అన్నారు బిజెపి కార్యాలయంపై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గాజుల మహేందర్.కత్తుల నరేష్.అంబటి రమేష్. ఉప్పులు లింగయ్య. నారాయణదాసు పండు. బొంకూరి నవీన్.తదితరులు పాల్గొన్నారు



# యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులను వెంటనే అరెస్టు చేయాలి

## బిజెపి నాయకుల డిమాండ్‌రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

*మోటకొండూర్ ప్రభాతవార్త జనవరి 7*

నాంపల్లిలో ఉన్న తెలంగాణ బీజేపీ కార్యాలయం పై బిజెపి నాయకులపై దాడి చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో బిజెపి మండల అధ్యక్షులు తండ కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో నిరసన తెలుపుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బోమ్మ తగులబెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు అనంతుల పాండురంగారెడ్డి, సీనియర్ నాయకులు పిసరి తిరుమల్ రెడ్డి, గడ్డం రమేష్, మండల ప్రధాన కార్యదర్శి ఆలేటి నాగరాజు, మండల కోశాధికారి నరసింహులు, మండల అధ్యక్షులు భూమండ్ల సతీష్,



మండల సోషల్ మీడియా కన్వీనర్ శనిగరం ప్రదీప్, బూత్ అధ్యక్షులు జీవిలికపల్లి శ్రీను, పూర్మ తిరుమల్, పల్లె నరేష్, భూమండ్ల మురళి, తదితరులు పాల్గొన్నారు.




## ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రచురించిన నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

*మోటకొండూర్ ప్రభాత వార్త జనవరి 7*

మండల కేంద్రంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రచురించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను అంబేద్కర్ చౌరస్తాలో ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ పచ్చిమట్ల మధార్ గౌడ్ ,డైరెక్టర్ తండ పాండురంగయ్య గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జూకంటి మధు, కాంగ్రెస్ పార్టీమండల ఉపాధ్యక్షులు భూమండ్ల అశోక్, కొల్లూరు యాదగిరి, కొల్లూరి బిక్షపతి,కురుమ సంఘం అధ్యక్షులు బాల్ద సిద్ధులు,మాజీ ఎంపిటిసి బాల్ద రామకృష్ణ, భూమండ్ల శ్రీనివాస్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుగ్గ



కొమురయ్య, భూమండ్ల ఇస్తారి, బుగ్గ సిద్ధులు, మోటే సిద్ధులు, వడ్డెబోయిన శ్రీనివాస్, బోలగాని జంగాలు, లోడె మల్లేష్, సీసా ఇస్తారి, కట్కూరి రఘు, జినుకల శ్రీనివాస్,యువజన నాయకులు వట్టిపెల్లి మధు, బాల్ద మధు, గవ్వల సిద్ధులు, కొల్లూరి రంజిత్, రేగు మణికంఠ, భూమండ్ల ఉమేష్ తదితరులు పాల్గొన్నారు

## గురుకుల ప్రవేశానికి దరఖాస్తులు విడుదల

*. ఆలేరు జనవరి 7 ప్రభాతవార్త*

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో 5,6,7,8,9, వ తరగతుల ప్రవేశానికి 20252026 సంవత్సరంకు గురుకులాలలో ప్రవేశం పొందుటకు నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్షలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కళాశాల ఆలేరు ప్రిన్సిపల్ వెంకటమ్మ ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా .ప్రవేశ పరీక్షకు రూపాయలు 100. చెల్లించి ఫిబ్రవరి 1.వ, తేదీ లోపు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని 6,7,8,9వ, తరగతుల్లో మిగిలిపోయిన సీట్లను ప్రవేశ పరీక్ష నిర్వహిం ్చచమన్నారు . ఈ సంవత్సరము 4వ, తరగతి చదువుతున్న అర్హులైన విద్యార్థులంతో 5వ, తరగతి ప్రవేసానికి అర్హులు కులము సెర్టిఫికెట్, ఆదాయం సర్టిఫికెట్, ఆధార్ కార్డు, పాస్ ఫోటో తో పాటు, బోనఫైడ్ సర్టిఫికెట్ తో దరఖాస్తు చేసుకోవాలని, విద్యార్థి సంతకం, బర్త్ సర్టిఫికెట్, కూడా జత పరచాలని, ప్రభుత్వం కల్పించే ఉచిత విద్య, భోజన సదుపాయం, మెను, పుస్తకాలు, నోట్ బుక్కులు, యూనిఫామ్, కాస్మోటిక్ చార్జీలు, వాషింగ్ చార్జీలు, బ్యాగులు మరియు విద్యార్థికి కావలసిన సదుపాయాలు సమకూర్చుతామని, దరఖాస్తున్ని ద్వారా ఆనవైన్లో మాత్రమే సమర్పించాలి. ప్రారంభ తేది. 21.12.2024. చివరి తేదీ 01:02:2025 సర్టిఫికెట్ స్వత్వర జారీ కోసం జిల్లా. కలెక్టరేట్లో సహాయ కేంద్రం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఏర్పాటు చేస్తారని తెలిపారు.

## రాష్టస్థాయి సైన్స్ ఫెస్టివల్ లో పాల్గొన్న వీరారెడ్డిపల్లి విద్యార్థిని

*తుర్కపల్లి, జనవరి 7 ప్రభాతవార్త*



తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఈ. అముృలు మహబూబ్నగర్ జిల్లా జూడు మెట్లలో నిర్వ హించిన 2025 రాష్ట్రస్థాయి సైన్స్ ఫెస్టివల్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బండారి సత్యం, గైడు టీచర్ కచ్చి గళ్ళ మల్లయ్య విద్యార్థి అభినందించారు. రాబోవు రోజుల్లో మరింత ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించాలని అన్నారు

## రోడ్డు నిర్మాణం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

*మోత్కూర్ జనవరి 7 ప్రభాతవార్త*



మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో నిర్మిస్తున్న రోడ్డు సిసి రోడ్డు పనులను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ మంగళవారం పరిశీలించారు జరుగుతున్న పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఈ సత్యనారాయణ డి ఈ మనోహర్ మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ సిబ్బంది పాల్గొన్నారు

## వార్త నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎస్సై పాండు

*మోటకొండూర్ ప్రభాతవార్త జనవరి 7*



వార్త తెలుగు జాతీయ దినపత్రిక యాజమాన్యం రూపొందించిన 2025 నూతన క్యాలెండర్ ను మండల కేంద్రంలో స్థానిక ఎస్సై పాండు మంగళవారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సమాజంలోని మంచిని, చెడును ప్రజలకు తెలియజేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న వార్త తెలుగు జాతీయ దినపత్రిక ప్రజలలో ఎంతో ఆదరణ పొందినదని అన్నారు . వార్త తెలుగు జాతీయ దినపత్రిక వార్త లను ప్రచురించడంలోఅత్యున్నత స్థాయిలో ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ జాన్ రెడ్డి, మధు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

*..ఆలేరు జనవరి 7 ప్రభాతవార్త*



హైదరాబాద్ నాంపల్లి లోని బిజెపి కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడికి నిరసనగా మంగళవారం ఆలేరు పట్టణం లో వివేకానంద విగ్రహం వద్ద బిజెపి పట్టణ కమిటీ మండల కమిటీ ఆధ్వర్యంలో అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్ అధ్యక్షతన రాస్తారోకో చేపట్టారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. సమాజంలో భౌతిక దాడులకు తావులేదని ఈ అరాచక ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఈ కార్యక్రమంలోపట్టణ అధ్యక్షుడు నంద గంగేష్, ప్రధాన కార్యదర్శిలు వద్దేమాన్ నరేందర్, కళ్లెం రాజు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు జాంగిర్, తునికి దశరథ, కామిటికారి కృష్ణ కిసాన్, బందెల సుభాష్, సముద్రాల శ్రీనివాస్, కటకం నందం, ఎలగందుల సురేష్, పట్టణ ఉపాధ్యక్షుడు అయిలి సందీప్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు సుక్కరాజు, సోషల్ మీడియా దాసు మహేష్ ,కటకం వెంకటేష్, సుంకరి సృజన్, ఎలగందుల వెంకటేష్, భోగ శ్రీనివాస్, బైరి మహేందర్ , అంకం రాజు, శంకర్ పరమణి స్వామి, మహేష్ ,తదితరులు పాల్గొన్నారు

## వార్త క్యాలెండర్ ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

*మోత్కూర్ డిసెంబర్ 7 ప్రభాతవార్త.*



ప్రజల చేతుల్లో పాశుపతాస్త్రం ప్రజల గుండెల్లో నిలిచి ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా పనిచేస్తూ ఎప్పటికప్పుడు ప్రశ్నించే గొంతుక వార్తాపత్రిక అని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు మంగళవారం వార్త క్యాలెండర్ ను మండల పార్టీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్ అడ్డగూడూరు మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకగా పనిచేస్తూ ప్రజల గుండెల్లో నిలిచిన ఏకైక పత్రిక వార్తా పత్రికా అని ఆయన కొనియాడారు

## ప్రజలు, ప్రభుత్వం మధ్య వారధిగా వార్త తహసీల్దార్

*ఆలేరు జనవరి 7 ప్రభాతవార్త*



ప్రజా సమస్యలపై ఎప్పటి వార్తలు అప్పుడే ప్రభు త్వఅధికారులకు ప్రజా ప్రతినిధుల ద్రుష్టికి తీసుకెళ్లడంలో వార్త దినపత్రిక ముందు వరుసలో ఉంటుందని ఆలేరు తహసీల్దార్ అంజిరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలో ఆలేరు తహసీల్దార్ కార్యాలయంలో వార్త 2025 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఖచ్చితమైన వార్తలను ప్రచురిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా వార్త దినపత్రిక మంచి గుర్తింపు తెచ్చుకుం దని అన్నారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ తహసీల్దార్ ప్రదీప్, ఆర్ ఐ పూర్ణచందర్, సీనియర్ అసిస్టెంట్ సురేష్,ఉపేందర్, కార్తీక్, ధరణి ఆపరేటర్ ప్రణయ, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కార్యాలయంపై కాంగ్రెస్ నేతల దాడి హేయమైన చర్య

## - బిజెపి పట్టణ పార్టీ అధ్యక్షుడు ఇంటి రవి

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 7 ప్రభాతవార్త*



హైద్రాబాద్‌లోని నాంపల్లిలో గల బిజెపి పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయడాన్ని హేయమైన చర్యగా బిజెపి పట్టణ పార్టీ అధ్యక్షుడు ఇంటి రవి పేరొ ్కన్నారు. మంగళవారం హుజూర్‌నగర్‌లో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపిన కార్యక్రమంలో మాట్లాడుతూ అధికారంలో ఉన్నామని కాంగ్రెస్ నేతలు గుండాల్లా మారి దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేయడమేనని అన్నారు. ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చలేక ప్రతిపక్ష పార్టీల నేతలపై నోరుపారేసుకోవడం పార్టీ కార్యాలయాలపై దాడి చేయడం కాంగ్రెస్ నేతలకు అలవాటుగా మారిందని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో విమర్శలు చేస్తే తిరిగి జ వాబు చెపు ్రకునే స్వేచ్ఛ ఉన్న విషయం తెలుసుకొని రాజ్యాంగబద్ధంగా ముందుకు వెళ్లాలే తప్ప ప్రశ్నిస్తే దాడులు సరికాదన్నారు. చిల్లర రాజకీయాలు మానకుంటే బిజెపి నేతలు, కార్యకర్తలు అలాంటి వారికి సరైన బుద్ధి చెపుతారని గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు లక్ష్మణ్,గోపి,విజయ్,కంటు నాగం ాజు,న ర్సింహ ,సాయి,సి సింద్రి,నగేష్,ఉపేందర్,బల్వంత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ చాలీసా ను పటిస్తున్న మహిళా భక్తులు

*హుజూర్ నగర్ టౌన్, జనవరి 7, ప్రభాతవార్త:*



హుజూర్ నగర్ పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ వేణుగోపాల సీతారామ చంద్ర స్వామి వారి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవంలో భాగంగా మంగళ వారాన్ని పురస్కరించు కొని 108 మంది మహిళలు 108 సార్లు హను మాన్ చాలీసా పారాయణం చేశారు. దేవాల యంలో ఉన్న ఆంజనేయ స్వామి వారి ఉత్సవమూర్తులను మండపంలో భద్ర పీఠంపై వేంచేసి తమలపాకులతో అరటి పండ్లతో పూజ నిర్వహించారు. హనుమా న్ చాలీసాను మహిళలు సామూహికంగా పఠించారు. జైశ్రీరామ్.....జై శ్రీమ న్నారాయణ నామస్మరణతో దేవాలయం మార్మోగింది. పాల్గొ న్న మహిళలందరికీ స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రామిరెడ్డి,విజయలక్ష్మి దంపతులు హనుమాన్ కండువా లను అందించారు. ఈ కార్యక్ర మంలో దేవాలయం ఈ.ఓ గుజ్జుల కొండా రెడ్డి, మహిళలు వంకాయల పద్మ, మాధవరావు, సువర్ణ,గర్రే భారతమ్మ, కృష్ణవేణి, తమ్మన సుజాత, పశ్య పిచ్చమ్మ విజయలక్ష్మి, వెన్న పద్మ ఇతర మహిళా భక్తులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

*నేరేడుచర్ల జనవరి7 ప్రభాతవార్తనేరేడుచర్ల*



మున్సిపాలిటీ పరిధిలో రావ ాపురం గ్రామానికి చెందిన వేముల బాలు అనారోగ్య పరిస ్థితుల కు గురికాగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 34500 రూపాయల చెక్కును మంగళవారం నేరడుచర్ల మున్సి పల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డిలు అందజేశారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ రణపం గనాగయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పాల్వాయి కృష్ణమూర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంజమూరి పున్నయ్య మెండే జాను పులి కృష్ణ గుంటూరుశ్రీనివాస్ రావిరాల సురేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫీజు చెల్లింపుకు ఈనెల 16 వరకు గడువు

*నేరేడుచర్ల జనవరి 7 ప్రభాతవార్త*

ఇంటర్మీడియట్ విద్యార్థులు మార్చి నెలలో జరగనున్న పరీక్షలకు 2500 రూపాయల జరిమానా తో ఈనెల 16 వరకు ఇంటర్మీడియట్ బోర్డు గడవు పెంచినట్లు నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్ చార్జి ప్రిన్సిపల్ వెంకటరమణ మంగళవారం తెలిపారు. ఇంటర్మీడియట్ ప్రథమ. ద్వితీయ .రెగ్యులర్. ఫెయిల్ అయిన విద్యార్థులు వృత్తి విద్య విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## సిపిఐ ఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

*జనవరి 0 7 ప్రభాతవార్త:*

ఈనెల 25 నుండి 28వ తేదీ వరకు సంగారెడ్డి లో జరిగే సిపిఐ ఎం తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు భూక్య పాండు నాయక్ అన్నారు మంగళవారం మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులతో కలిసి మహాసభల గోడపత్రికను ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యమాల దిక్సూచి పోరాటాల సారధి కష్టజీవుల గొంతుక సిపిఎం పార్టీ ఒక్కటేఅన్నారు పేద ప్రజల పక్షాన నిరంతరం కొట్లాడుతూ వారి సమస్యల పరిష్కారం కోసం ఎన్నో పోరాటాలు చేసిన పార్టీ సిపిఎం పార్టీ అని అన్నారు పార్టీలు మారుతున్నాయి తప్ప రాష్ట్ర ప్రజల బ్రతుకులు మారడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి నేటికీ అమలు చేయకపోవడం బాధాకరమన్నారు కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెడుతోందని అంబానీ ఆదానీల సర్కారుగా మోడీ సర్కార్ తయారైందని కేంద్ర ప్రభుత్వం వికసిత భారత్ అంటూ చెబుతూ ప్రజలను సమస్యల ఊబిలో నెడుతోందన్నారు సిపిఎం పార్టీ కేంద్రంలో రాష్ట్రంలో ప్రజలకు అండగా ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మాలోత్ బాలు నాయక్ సయ్యద్ రన్మియా పొడి శెట్టి రాము రాజు జయరాజు బాలు తదితరులు పాల్గొన్నారు

## వేయి గొంతులు లక్ష డప్పుల రథయాత్రకు తరలి వెళ్లిన ఎమ్ అర్ పి ఎస్ నేతలు

*నేరేడుచర్ల జనవరి 7 ప్రభాతవార్త*



ఎం ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం సూర్యాపేటలో నిర్వహించిన వెయ్యి గొంతులు లక్ష డప్పుల రథయాత్రకు ఎమ్ అర్ పి ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఇంజమూరు మల్లయ్య జెండా ఊపి ప్రారంభించగా నాయకులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు యడవల్లి చంద్రయ్య, వడ్లమూడి ఉపేందర్, పల్లె పంగు నాగరాజు, దోరేపల్లి వెంకటేశ్వర్లు, మందకాంతయ్య, నందిపాటి హిందూజ తదితరులు పాల్గొన్నారు

## సివిల్ సప్లై కార్మికుల సమస్యలు పరిష్కరించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ధన్యవాదాలు

*హుజూర్ నగర్ టౌన్, జనవరి 7, ప్రభాతవార్త:*

న్యాయమైన డిమాండ్లు హక్కుల సాధన కోసం సమ్మె చేస్తున్న సివిల్ సప్లై హమాలీల సమస్యలు పరిష్కరించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ లు ధన్యవాదాలు తెలియజేశారు. మంగళవారం సివిల్ సప్లై హమాలీల కూలి రేట్లు పెంచుతూ ప్రభుత్వం అనుకూల ప్రకటన చేయడంతో కార్మికులు సమ్మె విరమించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ లో ఉన్న సమ్మె దీక్ష శిబిరం వద్ద సిపిఐ, ఏఐటీయూసీ కార్మిక సంఘాల నాయకులు స్వీట్లు పంపిణీ చేసుకుని ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వం జరిపిన చర్చలకు అనుగుణంగా సివిల్ సప్లై హమాలీలకు పుట్టి స్థాయిలో న్యాయం చేసి వారి ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు యల్లావుల రమేష్, మామిడి వెంకయ్య, జక్కుల శ్రీనివాస్,హమాలీ సంఘం నాయకులు భానోత్ సైదులు, పండుగ వెంకన్న, జక్కుల మల్లయ్య, బాలాజీ, శీలం వెంకన్న, తోట లక్ష్మయ్య, చింతకాయల పిచ్చయ్య, చింతకాయల వెంకన్న ఇతర కార్మిక నాయకులు, హమాలి లు పాల్గొన్నారు






## ద్విచక్ర వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్ ధరించాలి

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 7 ప్రభాతవార్త*



రహదారులపై ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక ్కరు భద్రత కోసం విధిగా హెల్మెట్లు ధరించాలని ఎస్ఐ జి.ముత్తయ్య అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్ పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో వాహనదారులను జాతీయ భద్రత మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఎస్‌పి సన్‌ప్రీత్ సింగ్ ఆదేశాలకనుగుణంగా రోడ్డుప్రమాదాల నివారణ అవగాహన కార ్యక్రమం వాహనదారులకు, స్థానికులకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారులపై రోడ్డు ప్రమాదా లు జరగడానికి ప్రధాన కారణం అతి వేగం, రాంగ్‌రూట్‌లో ప్రయాణించడమేనన్నారు. ప్రతి ఒక్క వాహనదారుడు విధిగా హెలె ్మట్, బైక్ ఆర్‌సి, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. రోడ్డుపై వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, తమపై ఆధారపడి ఉన్న కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకొని ప్రయాణించాలని కోరారు. యువకులు సెల్‌ఫోన్ మాట్లాడుతూ మత్తుమందు, మద్యం వంటివి సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలబారిన పడి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని హి తవు పలికారు. ఈ సందర్భంగా వాహనదారులు, స్థానికులతో రోడ్డు ప్రమాదాలు జరగకుండా వాహనాలు నడుపుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు కృషి

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 7 ప్రభాతవార్త*

రాష్ట్రంలో ముస్లిం వక్ ్ఫబోర్డు భూములు, స్థలాల పరిరక్షణకు కృషి చేస్తానని రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్ అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్‌కు చెందిన టిపిసిసి మాజీ జాయింట్ సెక్రటరీ ఎం.డి.అజీజ్ పాషా, పట్టణ ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు షేక్ ముస్తఫాలు హైద్రాబాద్‌లో వక్ ్ఫబోరు ్డ కార్యాలయంలో ఆయనను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేతనాలు ఇంతవరకు రాని మౌజన్, ఇమామ్‌లు దరఖాస్తుచేసుకుంటే వేతనాలు అందిస్తామని అలాగే రాబోయే రంజాన్ మాసంలో మసీద్‌ల అభివృద్ధికి ప్రభుత్వం సహకారంతో నిధులు మంజూరు చేసేలా కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా అజీజ్‌పాషా, ముస్తఫాలు సూర్యాపేట జిల్లాలో ఉన్న మసీద్‌ల, కబరస్థాన్‌ల అభివృద్ధికి కృషి చేయాలని కోరగా సానుకూలంగా స ్పందించి జిల్లా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు మోయిన్,రఫీ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యాలయం పై దాడి అప్రజాస్వామికం

*నేరేడుచర్ల జనవరి 7 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు దాడి చేయడం ప్రజాస్వామికమని నేరే డుచం ్ల బిజెపి మండల అధ్యక్షులు పార్థానబోయిన విజయ్ కుమార్ అన్నారు. ఆయన మంగళవారం నేరేడుచర్లలో మాట్లాడుతూ నాంపల్లి భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద నిరసన పేరుతో రాళ్లతో దాడి చేసి బిజెపి కార్యకర్తలను గాయ పరచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు, దాడికి పాల్పడిన కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పల్లేపంగ వీరబాబు, ఓబిసి మోర్చ అధ్యక్షులు చింతలచెర్వు సతీష్, దళిత మోర్చ అధ్యక్షులు ఉప్పెల్లి ప్రవీణ్, యువమోర్చ అధ్యక్షులు సోమనబోయిన నవీన్, నాయకులు చిలకరాజు కరుణాకర్, చంచల కిరణ్, మాలోతు రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు

# సంపూర్ణ అవగాహనతోనే రోడ్డు ప్రమాదాలను అరికట్టాలి

## మోటార్ వెహికిల్స్ ఇన్స్‌పెక్టర్ ఆనంద్ శ్యాం ప్రసాద్

చౌటుప్పల్, జనవరి 7 ప్రభాతవార్త

రోడ్డు భద్రతా చర్యలను పాటించకపోవడంతోనే నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, విద్యార్థులు రోడ్డు భద్రతలో భాగస్వాములు అయినప్పుడే వారి కుటుంబాలు ప్రమాదాలకు గురి కావని జిల్లా మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ ఆనంద్ శ్యాంప్రసాద్ అన్నారు. చౌటుప్పల్‌లో మంగళవారం ట్రినిటీ విద్యా సంస్థల ఆధ్వర్యంలో 8, 9వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు రోడ్డు భద్రతా అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజుతో కలిసి సదస్సును ప్రారంభించి మాట్లాడుతూ 18 సం.రాలు నిండిన తర్వాతే లైసెన్సు తీసుకుని ద్విచక్ర వాహనాలను, నడపాలన్నారు. ప్రతి ద్విచక్ర వాహనంపై ప్రయాణించే ప్రయాణికులు తలకు హెల్మెంట్ ధరించాలన్నారు. తరచుగా హెల్మెంట్ లేని ప్రయాణాలతోనే రోడ్డు ప్రమాదాలకు గురైతున్నారని, విధిగా హెల్మెంట్ ధరించి ప్రమాదాలను అరికట్టాలన్నారు. కారుల్లో ప్రయాణించే ప్రతి ఒక్కరు సీటు బెల్టు విధిగా పెట్టుకోవాలని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ బండ్లను నడపవద్దన్నారు. సీటు బెల్టు పెట్టుకొవడం వల్ల వాహనం డ్రైవర్ అదీనంలో ఉంటుందన్నారు. రోడ్డు దాటుతున్న



పాదచారులు సైతం నిర్లక్ష్యం చేయకుండా రోడ్డు దాటేందుకు ఏర్పాటు చేసిన సిగ్నల్స్ వద్దనే జాగ్రత్తగా రోడ్డు దాటాలన్నారు. ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన పెంచుకుని ముందుకు సాగినప్పుడు రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చున్నారు. ఈ సందర్భంగా వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ మన్మదకుమార్, ట్రాఫిక్ ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, ట్రినిటీ పాఠశాల ప్రిన్సిపల్ డా॥ఉజ్జిని మంజుల, గాంధీ గోబుల్ ఫ్యామిలీ మండల అద్యక్షురాలు వెన్‌రెడ్డి సంధ్య, కౌన్సిలర్ కాసర్ల మంజుల, ట్రినిటీ విద్యా సంస్థల చైర్మన్ కెవిబి.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులకు మార్కెట్ స్థలాన్ని కేటాయించాలి

చౌటుప్పల్, జనవరి 7 ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సిపాలిటీలో జాతీయ రహదారి విస్తరణ పనుల మూలంగా చేపట్టిన సర్వీసు రోడ్డుతో చిరు వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఇప్పటికే దుమ్ము..దూళితో అనారోగ్యాల భారిన పడుతున్నారని, వారికి రక్షణ కల్పించాలని కోరుతూ మంగవారం బిజెపి మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించి మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా సుమారు 400 మంది కుటుంబాలు చిరు వ్యాపారాలను ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నారని, నేడు రోడ్డు విస్తరణ మూలంగా వీధిపాలు కావాల్సి వస్తుందన్నారు. వారి ఉపాధి కోస ం ప్రత్యమ్నయంగా మున్సిపల్ కార్యాలయం సమీపంలో గల ఖాళీ స్థాలంలో చిరు వ్యాపారాలు నిర్వహించుకునేలా స్థలం కేటాయించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, మండల అధ ్యక్షులు చినుకని మల్లేశం, దూడల భిక్షం, రామనగోని శంకర్, గుజ్జుల సురేందర్‌రెడ్డి, బత్తుల జంగయ్య, కట్ట కృష్ణ, పోలోజు భాస్కర్‌చారి, ఊడుగు యాదయ్య, చీకూరి వెంకటేశం, గోశిక పురుషోత్తం, నల్ల శివప్రసాద్, కడారి ఐలయ్య, చిరు వ్యాపారులు తదితదరులున్నారు.

# ఎస్.లింగోటంలో దివీస్ నిధులు రూ.54 లక్షలతో సిసి రోడ్డు పనులు

చౌటుప్పల్, జనవరి 7 ప్రభాతవార్త

గ్రామాల్లో మౌళిక సదుపాయాలను కల్పించాలన్న లక్ష్యంతో దివీస్ యాజమాన్యం నిరంతరం పాటుపడుతుందని, ప్రతి ఒక్కరు దివీస్ తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఎఈ విషాల్‌రెడ్డి అన్నారు. ఎస్.లింగోటం గ్రామంలో దివీస్ సిఎస్ఆర్ నిధులు రూ.54.30 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులు, రూ.5.36 లక్షలతో ఏర్పాటు చేసిన ఆర్ఓ వాటర్ ప్లాంట్లను దివీస్ జిఎం పెండ్యాల సుధాకర్‌రావు ఆ గ్రామ ప్రత్యేక అధికారి, ఈఏ విషాల్‌రెడ్డితో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధికి దివీస్ అందిస్తున్న



తోడ్పాటును ప్రస్తుతించారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ కార్యదర్శి బి.జ్యోతి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, మాజీ వైస్ ఎంపిపి ఉప్పు భద్రయ్య, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ ప్రముఖులు, దివీస్ అధికారులు బి.కిషోర్‌కుమార్, బి.గోపి, వి.వంశీ తదితరులున్నారు.

# గాంధీజి సూచించిన విజ్ఞానాన్ని ప్రజలందరికీ అందించాలి

చౌటుప్పల్, జనవరి 7 ప్రభాతవార్త



గాంధీజీ సూచించిన విజ్ఞానాన్ని ప్రజలందరికీ క్షేత్ర స్థాయిలో అందించేలా కృషి చేయాలని గాంధీ గ్లోబుల్ ట్రస్టు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గాంధీ గ్లోబుల్ ఫ్యామిలీ చౌటుప్పల్ మండల శాఖ సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షురాలు వెన్‌రెడ్డి సంధ్య అధ్యక్షన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 18న గాంధీ పార్కులో నూతనంగా గాందీజి విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్న కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. విగ్రహా ఏర్పాటు సందర్భంగా తీసుకోవాల్సిన, చేపట్టబోయే కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవిబి.కృష్ణారావు, మండల కార్యదర్శులు డా॥ఉజ్జిని మంజుల, కోశాధికారి పోలోజు శ్రీలత, ఉపాధ్యక్షులు బొబ్బిళ్ల సంధ్య మరళి, ప్రతనిధులు నీరజ, జయ, పద్మావతి, ఝాన్సీ, రాణి, మమత, సింగిరెడ్డి రజిత, ఐలమ్మ, రమాదేవి, అనూష, షామిని, సువర్ణలక్ష్మీ, కీర్తన, నవనీత, శారద, భవానీ, మంజుల, చందన, విజయలక్ష్మీ తదితరులున్నారు.

# హమాలీ కార్మికుల ను అరెస్టు చేయడం ఏమైన చర్య

తుంగతుర్తి జనవరి 7. ప్రభాత వార్త




పెంచిన కూలీ రేట్ల జీవోను అమలు చేయాలని గత 8 రోజులుగా సివిల్ సప్లై కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న హమాలీలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం హేమమైన చర్య అని సివిల్ సప్లై హమాలి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొంకూరి శ్యామ్ సుందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోపోలీస్ స్టేషన్లో అరెస్టు అయిన సందర్భంగా మాట్లాడుతూసివిల్ సప్లై హమాలీలకు కమిషనర్ మధ్యలో జరిగిన ఒప్పందంలో భాగంగా పెంచిన కూలిరేట్లను అమలు చేయాలని శాంతి యుతంగా సమ్మె చేస్తున్న హమాలీలను పోలీసులు చేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు బీహార్ కూలీలతో సివిల్ సప్లై అధికారులు పనిచేయించడం పట్ల విచార వ్యక్తం చేశారు. తరతరాలుగా జీవనోపాధిగా హమాలి వృత్తిని చేపట్టి జీవనోపాధిని పొందుతున్నామని తెలిపారు . ఇప్పటికైనా అధికారులు స్పందించి పెంచిన కూలి రేట్ల జీవోలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో. బొంకురి ఎల్లయ్య. మల్లెపాక వెంకన్న.మల్లెపాక సుధాకర్.వీరస్వామి. లక్ష్మయ్య.కత్తుల నరేష్ తదితరులు పాల్గొన్నారు

# రైతు బరోసాను వానాకాలం పంటతో కలిసి రూ.15 వేలు అందించాలి

చౌటుప్పల్, జనవరి 7 ప్రభాతవార్త




రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల ముందు రైతు బరోసా పథకాన్ని ఎకరాకు రూ.15 వేలు అందిస్తామని హామీ ఇచ్చి నేడు విస్మరిస్తుందని, వానాకాలం పంటతో కలిపి వెంటనే రూ.15 వేలను వెంటనే అందిచాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవన్‌లో మండల కార్యదర్శి గంగదేవి సైదులు అధయ క్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర క్యాబినెట్‌లో రూ.12 వేల బరోసా అందిస్తామని చెప్పడం సరికాదన్నారు. మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా ఎకరాకు రూ.15 వేలను అందించాలన్నారు. ఆరు గ్యారంటీలను అమలు చేయాలని, రేషన్ కార్డులేని ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు, ఆసరా పెన్షన్లు అందించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం మండల నాయకులు తడక మోహన్, బొజ్జ బాలయ్య, చింతల సుదర్శన్, కొండ శ్రీశైలం, ఆదిమూలం నందీశ్వర్, పల్లె మధుకృష్ణ, బోదాసు నరేష్, జంగయ్య, మహేష్, దేవేందర్, వసంత, ముత్యంరెడ్డి తదితరులున్నారు.

# కామారెడ్డి బిసి డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలి : బిజెపి

సంస్థాన్‌నారాయణపురం, జనవరి 7 ప్రభాతవార్త

గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి ఎన్నికల సభలో బిసిలకు ఇచ్చిన డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనగోని దేవేందర్ మాట్లాడుతూ కామారెడ్డిలో కర్నాటక సిఎం సిద్దరామయ్యతో కలిసి చేసిన డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలన్నారు. స్థానిక సంస్థల ముందే బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌ను అమలు చేయాలన్నారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్, దాసోజు వెంకటాచ ారి, వంగరి రఘు, ఉష్కాగుల గిరిబాబు, కటూ ౨రి వెంకటేశం, బూస శ్రీను, గంజి సునిల్, సుర్వి



లింగస్వామి, సంగిశెట్టి లక్ష్మీనారాయణ, పర్సనబోయిన బుగ్గ రాములు, బద్దం యాదయ్య, నర్రి నర్సింహా, కట్కూరి శ్రీకాంత్, గూడూరు మంజునాథ్‌రెడ్డి, చెరుకుపల్లి రాజా రమేష్, బింగి నర్సింగరావు, కోగూరు శ్రావణ్, ముత్యాలు తదితరులున్నారు.

# వికలాంగుల వినూత్న నిరసన

మోతె,జనవరి7,(ప్రభాతవార్త):

అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి వస్తే వికలాంగుల సంక్షేమశాఖను మహిళా శిశు సంక్షేమశాఖనుంచి వేరు చేసి ప్రత్యేక శాఖగా కొనసాగిస్తామన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏడాది పాలన పూర్తి చేసుకున్నా నేటివరకు వికలాంగుల సంక్షేమశాఖను ప్రత్యేక శాఖగా గుర్తించకుండా వికలాంగుల సంక్షేమశాఖ గొంతు కోశారని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు.మంగళవారం మండలంలోని బుర్కచెర్ల గ్రామంలో వికలాంగులు గొంతుపై కత్తి పెట్టుకొని వినూత్న నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వికలాంగుల సంక్షేమశాఖను ప్రత్యేక శాఖగా గుర్తించి 300 కోట్లు నిధులు కేటాయించాలని,స్థానిక ఎన్నికల్లో ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్



చేశారు.సంఘం జిల్లా సీనియర్ నాయకుడు ఉప్పునూతల నరసయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు,సూర్యాపేట జిల్లా సీనియర్ నాయకులు జింజిరాల సుధాకర్,బుర్కచర్ల గ్రామశాఖ అధ్యక్షులు పేరెల్లి భిక్షం,ఉపాధ్యక్షులు సురేష్,మండల అధ్యక్షులు పిడమర్తి సైదులు, మహిళ నాయకురాలు వీరమ్మ,బుల్లి తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో అడ్మిషన్లకు ఆహ్వానం


గరిడేపల్లి, జనవరి 7, (ప్రభాతవార్త

: మండల పరిధిలోని గడ్డిపల్లి ఆదర్శ పాఠశాలలో 2025 26 సంవత్సరమునకు గాను 6 నుండి పదో తరగతిలో ప్రవేశాలకు ఈ నెల 6 నుండి ఫిబ్రవరి 28 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ జె ప్రసన్న కుమారి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఏప్రిల్ మూడవ తేదీ నుంచి హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకోవచ్చన్నారు.వారందరికీ ప్రవేశ పరీక్ష నిర్వహించి పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా వారందరికీ సీట్లు కేటాయించడం జరుగుతుందని ఆమె తెలిపారు.6వ తరగతిలో 100 సీట్లకు,ఏడో తరగతి నుంచి పదవ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లకు మాత్రమే ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 13న ఆరో తరగతి వారికి ఉదయం 10 గంటలకు, ఏడో తరగతి నుంచి పదో తరగతి వారికి మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు స్థానిక గడ్డిపల్లి మోడల్ స్కూల్లో నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు.

# ప్రధాన పదవులకు రిజర్వేషన్లు కేటాయించాలి

గరిడేపల్లి, జనవరి 7, (ప్రభాతవార్త :

మండలంలోని ప్రధాన పదవులు అయినా ఎంపీపీ జడ్పీటీసీ ఎంపీటీసీ అభ్యర్థులుగా పోటీ చేసేందుకు ఎస్టీలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం పలు గిరిజన తండాలకు చెందిన నాయకులు ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 50 ఏళ్లుగా ఎస్టీ షెడ్యూల్ కులాల వారికి ఎంపీటీసీ ఎంపీపీ, జడ్పీటీసీ పదవులకు గిరిజనులు పోటీ చేసేందుకు రిజర్వేషన్ అవకాశం రావడం లేదన్నారు. గిరిజనులు కూడా మండలంలోని అత్యున్నత ప్రజా ప్రతినిధులుగా పదవులు ఉంది అవకాశాన్ని కల్పించాలని కోరారు. కార్యక్రమంలో శీతల త ండా గ్రామ



శాఖ అధ్యక్షులు గుగులోతు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నా గరాజు నాయక్, జగ్గు నాయక్, రామకోటి నాయక్, మిట్ట నాయక్, సైదా నాయక్, వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

గరిడేపల్లి, జనవరి 7, (ప్రభాతవార్త



:గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, మాజీ ఎంపీపీ పైడిమర్రి రంగనాథ్ తెలిపారు. మండల పరిధిలోని పాత అప్పన్నపేట గ్రామంలో ఐదు లక్షల రూపాయలతో నిర్మించి సిసి రోడ్డు పనులను మంగళవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకు కనీస వసతుల కల్పన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అనేక పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ప్రజలు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గత పది సంవత్సరాలుగా కెసిఆర్ కుటుంబ పాలనతో విసిగిపోయిన తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజా పాలన అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎడవల్లి చంద్రారెడ్డి తో పాటు పలువురు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# అమరుల ఆశయాలు సాధించాలి

గరిడేపల్లి, జనవరి 7, (ప్రభాతవార్త :

ప్రజా సమస్యల కోసం నిరంతరం పాటుపడి అసువులు బాసిన అమరుల ఆశయాల సాధనే లక్ష్యంగా పనిచేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని వెలిదండ గ్రామంలో స్వర్గీయ యానాల నరసయ్య ఎనిమిదవ వర్ధంతి సభలో మంగళవారం ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ ప్రాంత సమస్యల పరిష్కారం కోసం ఎంతోమంది కమ్యూనిస్టు ఉద్యమ నేతలు పోరాటాలు చేసి ప్రజల పక్షాన నిలిచిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఉద్యమంలో పోరాటాలలో చురుకైన పాత్ర పోషించి ఎంతోమంది నాయకులు అమరులైన వారిలో యానాల నరసయ్య ఉన్నారని తెలిపారు. ఈ ప్రాంత కమ్యూనిస్టు ఉద్యమం కోసం నిరంతరం శ్రమించిన వ్యక్తిగా నరసయ్య నిలిచారని తెలిపారు. వారి ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఆయన కోరారు. మొదట ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ



సభ్యులు షేక్ యాకూబ్, దుగ్గి బ్రహ్మం, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోయిల్ల నవీన్, మండల కమిటీ సభ్యులు యానాల సోమయ్య, తుమ్మల సైదయ్య, దోసపాటి భిక్షం, బోయిళ్ళ అర్జున్, బొల్లేపల్లి శ్రీను, యానాల సుశీల, మండవ సైదులు, దోసపాటి సుధాకర్, యామగాని వెంకన్న, వెలిదండ మాజీ సర్పంచి మా శెట్టి అంజయ్య, యానాల బిక్షమయ్య, ములకలపల్లి కాశయ్య, కమల, రాంబాబు, ప్రసాద్, కిరణ్, గోపి, సైదిరెడ్డి, భాషయ్య, లక్ష్మయ్య, వీరయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల హాజరు నూరు శాతం ఉండేలా చూడాలి

హుజూర్ నగర్ రూరల్, జనవరి07, (ప్రభాతవార్త:

విద్యార్థులు పాఠశాలకు ప్రతి రోజు హాజరయ్యేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని హుజూర్ నగర్ యంఈవో సైదానాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని వేపాలసింగారం మిట్టగూడెం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మండల నోడల్ ఆఫీసర్ బీరెల్లి శ్రీనివాసరెడ్డి తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం పథకం లో ఆహారం తయారు చేసేటప్పుడు పర్యవేక్షణ చేయాలని నాణ్యమైన, శుచి శుభ్రతతో కూడిన రుచికరమైన భోజనం విద్యార్థులకు అందించాలని సూచించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో ప్రతిరోజూ స్టూడెంట్స్ నూరుశాతం హాజరు అయ్యేలా కృషి చేయాలని చెప్పారు . విద్యార్థులు అన్ని అంశాలలో సామర్థ్యం కలిగి ఉండేలా తీర్చిదిద్దాలన్నారు . కార్యక్రమంలో స్కూల్ హెచ్ ఎం విజయకుమార్ , టీచర్ పద్మకుమారి తదితరులు పాల్గొన్నారు .



# బిజెపి రాష్ట్ర పార్టీ కార్యాలయం పై దాడి చేయడం హేయమైన చర్య

తుంగతుర్తి. జనవరి.7. (ప్రభాతవార్త



బిజెపి రాష్ట్ర పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దాడి చేయడం హేయమైన చర్య అని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నదన్న అహంకారంతో బిజెపిరాష్ట్ర కార్యాలయం పై దాడి చేయడం కాంగ్రెస్ పార్టీ మూర్ఖపు ఆలోచన అని అన్నారు ఎంపీ చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పినప్పటికీ పోలీసులను అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ అరాచకాల ను సృష్టిస్తుందని దేశంలో అనేక రాష్ట్రాలలో బిజెపి అధికారంలో ఉందని అన్నారు బిజెపి శ్రేణులు కూడా తొందరపడితే కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలను కాంగ్రెస్ పార్టీ నాయకులను రక్షించడం ఎవరి వల్ల కాదని అన్నారు బిజెపి కార్యాలయంపై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గాజుల మహేందర్.కత్తుల నరేష్.అంబటి రమేష్. ఉప్పులు లింగయ్య. నారాయణదాసు పండు. బొంకూరి నవీన్.తదితరులు పాల్గొన్నారు

# టిపిటిఎఫ్ కాలమాని ఆవిష్కరణ

మోతె,జనవరి7,(ప్రభాతవార్త):

తెలంగాణ ప్రోగ్రెస్ టీచర్స్ ఫెడరేషన్ నూతన కాలమానిని మండలంలోని సిరికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి కొండేటి గోపాల్‌రావు మంగళవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా టిపిటిఎస్ మండలశాఖ అధ్యక్షులు శ్రీ దామల్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతోపాటు ఉపాధ్యాయులను నియమించాలని,సిపిఎస్ ఉపాధ్యాయులందరినీ ఓపిఎస్‌గా మార్చాల ని,ఉమ్మడి సర్వీస్ విధానాన్ని పరిష్కరించి అన్ని స్థాయిలలో ఉపాధ్యాయులకు ప్రమోషన్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ గోవర్ధన్‌రెడ్డి,ఉపాధ్యాయులు ఎం.శ్రీను, శ్రీనివాసా చారి,మారయ్య,రమే ష్,సతీష్,సాజిద్,మల్లేశ్వరి,తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో ప్రసన్నాంజనేయుడికి విశేష పూజలు

హుజూర్ నగర్ రూరల్, జనవరి 07, (ప్రభాతవార్త:

హుజూర్ నగర్ మండలంలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీఆదివరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో ధనుర్మాసోత్స వాల్లో భాగంగా మంగళవారం సుప్రభాత సేవ, ఆరాధన, మంజలి ఉత్స వం , గోదా అమ్మవారికి పంచామృత అభిషేకములు ,అష్టోత్తర శతనామావళి తదితర నిత్యపూజలు సంప్రదాయ రీతిలో జరిపారు . అనంతరం స్వామి అమ్మ వార్లకు , ఆల్వార్లకు, మంగళాశాసనములు , ఆండాళ్అమ్మవారికి ఇరవై మూడో పాశురం విన్నవించారు. క్షేత్రపాలకుడైన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి వడమాల. పులిహోర ప్రసాదాలతో తమలపాకుల తో పూజ, నిత్యార్చన నైవేద్యం హారతి కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిపారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేసారు. పూజా కార్యక్రమాలల్లో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య గౌడ్ , ధర్మకర్తలు,ఈవో ఎంపీ లక్ష్మణ్ రావు, ఆలయ అర్చకులు ముదుంబై హరీష్ కుమారాచార్యులు, మంత్రి ప్రగడ వెంకటేశ్వరరావు , కొత్త ప్రవీణ్ గుప్తా, సురభి సైదులు, యరగాని గోపాలం, యరగాని పూర్ణ , పోలిశెట్టి వెంకటేశ్వర్లు, ఒరుగంటి గణేష్, బ్రహ్మం, విజయ రెడ్డి, నాగమణి. పుష్ప. కల్పన, అనురాధ , భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రం తనిఖీ

. పరిశీలించిన జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు

హుజూర్ నగర్ టౌన్, జనవరి 7, (ప్రభాత వార్త :

హుజూర్ నగర్ పట్టణంలోని అంగన్వాడి కేంద్రం9 ని జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో భోజనం తోపాటు, విద్యార్థుల హాజరు పట్టిక, ఇతర రికార్డులను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్ర నిర్వాహకురాలు కు పలు సూచనలు చేసి అంగన్వాడీ కేంద్రం విషయంలో సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ వెంకటలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్త పి.సరళ కుమారి, ఆయా ఐ. సంధ్య పాల్గొన్నారు



## వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

*తిరుమలగిరి జనవరి7 ప్రభాతవార్త.*



విద్యార్థులు విద్య పట ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదివి సమాజం లో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం తిరుమలగిరి మున్సిపాలిటి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఇప్పటినుండే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఉపాధ్యాయులకి సూచించారు. పదవ తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేకంగా స్టడీ అవర్స్ ఏర్పాటు చేయాలని అలాగే వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ద పెట్టాలని,చదువు లో వెనుకబడిన విద్యార్థులు కుంగి పోకుండా బాగా చదివి ఉత్తీర్ణులు అయ్యే విధంగా ప్రయత్నించాలని ప్రయత్నిస్తే ఏదైనా సాధ్యం అవుతదని సూచించారు. 9 వ తరగతిలో కలెక్టర్ విద్యార్థుల తెలుగు చూచిరాత కాపీలలో రైటింగ్ మంచిగా రాస్తున్నారని మెచ్చుకున్నారు.పలువురు విద్యార్థులతో తెలుగు పాఠం చదివించగా విద్యార్థులు బాగా చదవటంతో అభినందించారు. గ్రౌండ్ లో మాక్ డ్రిల్ ప్రాక్టీస్ చేస్తున్న ఆరవ తరగతి విద్యార్థులతో కలెక్టర్ ముచ్చట్టిస్తు మధ్యాహ్నం భోజనం మంచిగా పెడుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో ఏమైనా అత్యవసర సమస్యలు ఉంటే తెలియపర్చాలని ఉపాధ్యాయులకి సూచించారు. ఈ కార్యక్రమం లో ఎం ఈ ఓ శాంతయ్య, ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు దుర్గాప్రసాద్, నర్సయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు బాలల హక్కుల పై అవగాహన పెంచుకోవాలి

**జిల్లా న్యాయసేవా కార్యదర్శి మాధవి లత**

*భువనగిరి రూరల్ జనవరి 7 ప్రభాతవార్త:*





జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు సూచనల మేరకు, సంస్థ కార్యదర్శి వి. మాధవిలత ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బాల్య వివాహల నిషేధం, బాలకార్మిక నిర్మూలన, బాలలకు రాజ్యాంగ ప్రకారం ఉన్న హక్కులు, బాల బాలికలకు ఏర్పాటు చేసిన జాతీయ న్యాయ సేవ పథకం అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు, పారా లీగల్ వాలంటీర్ రాంబాయి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## అండర్ పాస్ నిర్మించే వరకు పోరాటాన్ని కొనసాగిస్తాం

*భువనగిరి రూరల్ జనవరి 7 ప్రభాతవార్త*

:భువనగిరి ప్రభుత్వ ఐటిఐ దగ్గర నేషనల్ హైవే అండర్ పాస్ నిర్మాణం చేసేవరకు పోరాటాన్ని కొనసాగిస్తామని అండర్ పాస్ నిర్మాణ సాధన కమిటి కన్వీనర్ సిల్వేరు ఎల్లయ్య కో కన్వీనర్లు మందడి సిద్ధారెడ్డి, కంచి మల్లయ్య తెలియజేశారు. అండర్ పాస్ నిర్మాణ సాధన కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి మండల పరిధిలోని చందుపట్ల గ్రామంలోని పిఎసిఎస్ సొసైటీ ముందు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈనెల 20న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు అండర్ పాస్ నిర్మాణం వెంటనే చేపట్టాలని ఈనెల 20న కలెక్టరేట్ ముందు తలపెట్టిన నిరసన కార్యక్రమానికి పార్టీలకతీతంగా ప్రజలు పాల్గొనాలని, ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు 25 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, గాయపడి వికలాంగులైన వారికి నష్టపరిహారం ఇవ్వాలని నిర్వహిస్తున్న ధర్నాలో



ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా పాలకులు ప్రజల ప్రాణాలు కాపాడడానికి బాధ్యత తీసుకోవాలని,రోడ్డు నిర్మాణం జరిగన నుండి అనేకమంది ప్రాణాలు పోగొట్టుకున్నారని మరిన్ని ప్రాణాలు పోకుండా ప్రభుత్వం బాధ్యత తీసుకొని అండర్ పాస్ నిర్మాణం వెంటనే చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, కిష్టయ్య, సుందరమ్మ, యాదగిరి, దానయ్య, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యపు ధోరణిలో అధికారులు

### గాలిలో కలుస్తున్న నిండు ప్రాణాలు
### -రోడ్డున బాధిత కుటుంబాలు
### -చేతులు కాలినంక ఆకులు పట్టుకుంటున్న

*భువనగిరి, ప్రభాతవార్త :*

రోడ్డు ప్రమాదాలను నివారించాల్సిన సంబంధిత అధికార యంత్రాంగం నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తుండడంతో నిండు ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. రాజధానికి సమీపంలోనే యాదాద్రి భువనగిరి జిల్లా ఉండడంతో నిత్యం జిల్లాలో ఏదో ఒక చోట రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ప్రధానంగా హైద్రాబాద్‌నుంచి వయా భూధాన్‌పోచంపల్లి, చౌటుప్పల్ మీదుగా విజయవాడ వెళ్ళే జాతీయ రహదారిపై తరుచూ రోడ్డు ప్రమాదాలకు గురై నిండు ప్రాణాలు గాలిలో కలుస్తున్నా ప్రమాదాలు చోటుచేసుకోవడానికి గల కారణాలను విశ్లేషించి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాల్సిన అధికార యంత్రాంగం చేతులు కాలినంక ఆకులు పట్టుకున్నారన్న చందనంగా వ్యవహరిస్తున్నారే తప్ప సమస్యలను శాశ్వతంగా పరిష్కరించకలేక పోతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డిశంబర్ 07న భూధాన్‌పోచంపల్లి సమీపంలో అత్యంత ప్రమాదకరమైన మూలమలుపు వద్ద ప్రమాద సూచికలు ఏర్పాటు చేయకపోవడమే కాకుండా నిత్యం ప్రాణగండంగా ప్రదేశంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడంతో కారు చెరువులోకి తీసుకుని వెళ్ళి ఐదుగురు యువకుల నిండు ప్రాణాలు గాలిలో కలిసాయి. దీనికి తోడు డిశంబర్ 21న జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు 2021 కట్టంగూర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు, అదే సంవత్సరం పీ.ఏ.పల్లిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో 9 మంది నిండు ప్రాణాలు గాలిలో కలిసాయి. తరుచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ప్రాణాలను బలి తీసుకుంటున్న రోడ్డు ప్రమాదాలను నివారించడానికి తీసుకోవాల్సిన చర్యలు చేపట్టకపోతుండడంతో తరుచూ జిల్లాలో రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని పంచాయతీరాజ్‌రోడ్డు సైతం నిత్యం యమగండాలను తలపించేలా మూలమలుపులు ఉన్నా కనీసం ప్రమాద సూచికలను ఏర్పాటు చేయకపోతున్నారే తప్ప సంబంధిత శాఖ అధికార యంత్రాంగంపై స్థానికులు దుమ్మెత్తి పోస్తున్నారు. ఉమ్మడి జిల్లా నల్గొండ జిల్లాలో 2023 -2024 సంవత్సరంలో సుమారుగా 4వేల రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటే అందులో 2వేల మంది ప్రాణాలు గాలిలో కలిసి పోయిన సంఘటనలు సైతం లేకపోలేదు. అదే యాదాద్రి భువనగిరి జిల్లాలో 2023వ సంవత్సరంలో రోడ్డు ప్రమాదాలు జరిగి 198 మంది, 2024 సంవత్సరంలో 192 మంది చనిపోయినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. 2023వ సంవత్సరంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో 367 మంది తీవ్రంగా గాయపడితే, 2024వ సంవత్సరంలో 397 మంది తీవ్రంగా గాయపడ్డట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ప్రభుత్వం ప్రతి యేటా జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలు, మాసోత్సవాలను నిర్వహిస్తున్న క్షేత్రస్థాయిలో రోడ్డు ప్రమాదాలు జరగడానికి గల కారణాలను విశ్లేషించకుండా మొక్కుబడిగా రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపడుతుండడంతో తరుచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. వాస్తవంగా రోడ్డు ప్రమాదాలు జరిగిన తరువాత 108 వాహనంలో క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించడం దగ్గర నుంచి ఆసుపత్రిలో చికిత్స చేయడంతో పాటు సంఘటన జరిగిన ప్రదేశంలో విచారణ చేసే అధికారుల వరకు ఎంతో ఖర్చు చేస్తున్నా రోడ్డు ప్రమాదాల నివారణకు మాత్రం సంబంధిత శాఖల అధికారులు శాశ్వత పరిష్కార మార్గాలను గుర్తించకుండా చేతులు దులుపుకుంటున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. మండలాల పరిధిలోని బీ.టీ. రోడ్లు సైతం మోకాళ్ళ లోతు గుంతలు ఏర్పడి తరుచూ రోడ్డు ప్రమాదాలకు గురై అనేక మంది మృత్యువాత పడుతున్నా గుంతలు పూడ్చే నాధుడే కరువయ్యారు. రోడ్డు నిరా ్మణ ాలు చేపట్టే గుత్తేదా



రులు సైతం ఐదేండ్ల పా టు సదరు రోడ్డు మం ్మత్తులను చేపట ్టాల్సి ఉన్నా కొంత ్మంది గుత్తేద ారులు మాత్రం చేసిన పనులకు బి ల ్ల ల ు రావడం లేదని, చేతులు దులుు ్కుంటు న్నారే తప్ప రోడ్లుకు ఇరువైప ులా



ఉన్న ముళ్లపొదలను సైతం తొలగించలేకపోతున్నారు. ఫలితంగా అనేక రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ప్రభుత్వం ఇటీవల జనవరి 01 నుంచి 31 వరకు రోడ్డు ప్రమాదంలో విలువైన ప్రాణాలు గాలిలో కలవకుండా ముందస్తు చర్యలు తీసుకోవడానికి క్షేత్రస్థాయిలోకి వెళ్ళి ప్రజలకు అవగాహన కల్పించాలని, రోడ్డు ప్రమాదాలు జరగడానికి గల కారణాలను క్షేత్రస్థాయిలో విశ్లేషణలు జరిపి సమగ్రమైన నివేదికలు ఇవ్వాలంటూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేసింది. ఇప్పటికైనా జిల్లా వ్యాప్తంగా నిత్యం మయగండంగా మారిన మూలమలుపులను సరిచేయడంతో పాటు ప్రమాద సూచికలను తక్షణమే ఏర్పాటు చేసి దినం ప్రాణగండంగా మారిన గతుకుల రోడ్లలో యుద్ధ ప్రాతిపదిక మీద మరమ్మత్తు పనులు చేసేలా ప్రభుత్వం ఏ మేరకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి రోడ్డు ప్రమాదాలను నివారిస్తుందో వేచి చూడాల్సిందే.

